విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు...
# పెన్ సత్తా
PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 278 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది



- గత ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులు, నాయకులను వదిలిపెట్టేది లేదన్న లోకేశ్
- తిరుమల లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ
- చిన్నారుల సోషల్ మీడియా వాడకంపై 90 రోజుల్లో బలమైన ఫ్రేమ్‌వర్క్
- 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తారని ప్రశంస

- మిగతా2లో



## బొత్సకు అస్వస్థత..
### హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు

శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ శుక్రవారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గురువారం సాయంత్రం కొంచెం నీరసంతోపాటు ఎడమ చేయి లాగినట్లుగా కొంత

- మిగతా2లో

## పాలు-నీళ్లు కూడా ప్రాణాంతకమా?
### కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంపై వైయస్ జగన్ ఆగ్రహం



తాడేపల్లి: రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న డయేరియా, కల్తీ పాలు ఘటనలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన, "ప్రజలు బ్రతకడానికి తాగే పాలు, నీళు కూడా సురక్షితం కాకపోవడం దారుణం. కలుషిత నీరు, కల్తీ పాలు

- మిగతా2లో




## కాంగ్రెస్ ఎన్ని చొక్కాలు చించుకున్నా..
### మేం దేశ ప్రగతికి కృషిచేస్తూనే ఉంటాం

దిల్లీ: ఇటీవల దిల్లీ వేదికగా జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ వద్ద యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన వ్యక్తం చేసిన

- మిగతా2లో



## అఫ్గాన్, పాక్‌లలో నెత్తుటేర్లు

### 274 మంది తాలిబన్లను హతమార్చామన్న ఇస్లామాబాద్
### 55 మంది పాక్ సైనికులను తుదముట్టించామన్న కాబుల్

ఇస్లామాబాద్, కాబుల్: పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తాజాగా యుద్ధరూపం దాల్చాయి! ఇరు దేశాలు గురువారం రాత్రి నుంచి పరస్పరం భీకర దాడులు చేసుకుంటున్నాయి. తమ దాడుల్లో 274 మంది తాలిబన్లు హతమయ్యారని పాక్ ప్రకటించింది. మరో 400 మంది గాయపడ్డారని తెలిపింది.

- మిగతా2లో



## బంగ్లాదేశ్‌లో భూకంపం
### కోల్‌కతాలోనూ ప్రకంపనలు


కోల్‌కతాలో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన జనం


- మిగతా2లో

## అభియోగాలే తప్ప ఆధారాలేవీ!

### సీబీఐపై రౌస్ అవెన్యూ కోర్టు తీవ్ర ఆగ్రహం

### ఢిల్లీ మద్యం కేసు కొట్టివేత





### కేజ్రీవాల్, సిసోడియా, కవితకు ఊరట

దర్యాప్తు అధికారులపైనే విచారణ జరగాలని వ్యాఖ్య

హైకోర్టుకు వెళ్తామన్న సీబీఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్, మాజీ ఉప ముఖ్య మంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎం పీ కవితకు భారీ ఊరట లభిం చింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది.

- మిగతా2లో

" ఢిల్లీ మద్యం పాలసీ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, తెలంగాణ మాజీ ఎంపీ కవిత సహా 23 మందికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు భారీ ఊరటనిచ్చింది. ఈ కేసులో తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కోర్టు కేసును పూర్తిగా కొట్టివేసింది. నిందితులపై మోపిన అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని స్పష్టం చేస్తూ, అందరినీ కేసు నుంచి డిశ్చార్జ్ (విముక్తి) చేస్తూ శుక్రవారం తీర్పునిచ్చింది.



### నేను నిజాయితీపరుడిని.. నిజమే గెలిచింది

- మోదీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా..
- ఆరు నెలల జైలు జీవితంపై ఉద్వేగం
- కన్నీరు పెట్టుకున్న అరవింద్ కేజీవాల్

- మిగతా2లో

నా గురించి రకరకాలుగా మాట్లాడినవారు,

### నన్ను హింసించినవారు ఇప్పుడేం చెబుతారు?

- ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చిట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు
- న్యాయ వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం వమ్ముకాలేదన్న కవిత
- లిక్కర్ కేసు ఒక రాజకీయ కుట్ర అని మండిపాటు
- రాజకీయ కారణాలతోనే కేసు పెట్టారని ఆరోపణ
- తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన కవిత






## రూ.లక్ష కోట్లతో ఉద్యాన హబ్

### రాయలసీమను ప్రపంచ నంబర్ 1 చేస్తాం
### కౌలు రైతుల్ని ఆదుకుంటాం
### 40 లక్షల ఎకరాల్లో సాగు.. 100 కోట్ల టన్నుల ఉత్పత్తి లక్ష్యం
### సమర్థ జల నిర్వహణతో నీటి ఎద్దడి నివారణ
### వ్యవసాయ పద్దులపై చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాయలసీమను ప్రపంచానికే నంబర్ 1 ఉద్యాన హబ్‌గా మార్చబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో 40 లక్షల ఎకరాలకు సాగును విస్తరించి, 100 కోట్ల (1000 మిలియన్) టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఇక్కడ అన్ని రకాల ఉద్యాన పంటలు పండిస్తామన్నారు. దీనికి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు ఖర్చు చేయనుండగా. మౌలిక సౌకర్యాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల నుంచి అదనంగా మరో రూ.70 వేల కోట్ల పెట్టుబడులొస్తాయని వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. ముఖ్యాంశాలివీ..
దేశంలో ఎక్కువ పండ్లు పండించే రాష్ట్రం ఏపీ. నంబర్ 1

- మిగతా2లో

### నీటి భద్రత ముఖ్యం

ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశముందని అంచనా. వర్షాలు తక్కువగా పడినా, ఎక్కువగా కురిసినా నీటి భద్రత ముఖ్యం. నీరుంటే ఏ పని అయినా చేయొచ్చు. రైతులు, సాగునీటి సంఘాలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి. సమర్థ నీటి నిర్వహణతో నీటి ఎద్దడి నివారించొచ్చు.
ముఖ్యమంత్రి చంద్రబాబు

# అభియోగాలే తప్ప ఆధారాలేవీ!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐ పై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐ పై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన

ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్సులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర

ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్పై విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు వి విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్టో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

**నేను నిజాయితీపరుడిని.. నిజమే గెలిచింది**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: ఢిల్లీ మద్యం విధానం కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తనను నిర్దోషిగా ప్రకటిస్తూ డిశ్చార్జ్ చేసిన అనంతరం అరవింద్ కేజ్రివాల్ మీడియా సమావేశంలో కన్నీటి పర్యంతమయ్యారు. “నేను నిజాయితీపరుడిని అని ఈరోజు కోర్టు నిరూపించింది. నా జీవితంలో నేను ఎన్నడూ తప్పు చే యలేదు, కేవలం ప్రజల కోసమే పనిచేశాను” అని చెబుతూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తనపై మోపిన నిందలు, ఎదుర్కొన్న అవమానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేజ్రివాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి, ఆరు నెలల పాటు జైల్లో ఉంచడం రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట అని మండిపడ్డారు. మనీష్ సిసోడియా వంటి నేతలు రెండేళ్ల పాటు జైలులోనే గడపాల్సి వచ్చిందని గుర్తు చేస్తూ, టీవీ ఛానెళ్లలో తనను దొంగగా, అవినీతిపరుడిగా చిత్రీకరించి దుష్ప్రచారం చేశారని విలపించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ.. సీబీఐ సరైన ఆధారాలు లేకుండా, కేవలం కల్పిత కథనాలతో కేసులో ఇరికించిందని న్యాయస్థానమే స్పష్టం చేసిందని కేజ్రివాల్ పేర్కొన్నారు. ఈ కేసులో కల్వకుంట్ల కవిత సహా 23 మందికి క్లీన్ చిట్ లభిం చడంపై స్పందిస్తూ, ఇప్పటికైనా కేంద్రం ప్రతిపక్షాలపై వేధింపులు ఆపి ప్రజా సమస్యలపై దృష్టి సారిం చాలని హితవు పలికారు. సత్యమే గెలుస్తుందని ఈ తీర్పు మరోసారి రుజువు చేసిందన్నారు.

# నా గురించి రకరకాలుగా మాట్లాడినవారు, నన్ను హింసించినవారు ఇప్పుడేం చెబుతారు?

ఢిల్లీ మద్యం విధానం కేసులో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. సరైన సాక్ష్యాధారాలు లేవంటూ కోర్టు ఆమెతో పాటు కేసులో అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని తన నివాసం వద్ద కవిత మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.“సత్యమేవ జయతే. మేము ముందు నుండి కూడా తెలంగాణ ప్రజలకు చెపుతున్నట్టుగానే కేసులోని అందరినీ నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం వమ్ముకాలేదు. రాజకీయ కక్షలో భాగంగా నాపై పెట్టిన కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తానని నేను చెప్పాను. చెప్పిన విధంగానే ఈరోజు జరిగింది. లిక్కర్ కేసు ఒక రాజకీయ కుట్ర. రాజకీయ కారణాలతోనే నాపై కేసు పెట్టారు. కేసుని అడ్డం పెట్టుకుని నాపై రకరకాలుగా మాట్లాడినవారు, నన్ను హింసించినవారు ఇప్పుడు ఏం చెబుతారు?

నేను జైల్లో ఉన్నప్పుడు జాగృతి నేతలు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఢిల్లీలో కోర్టు హియరింగ్ ల సందర్భంగా సొంత డబ్బులు పెట్టుకుని ఢిల్లీకి వచ్చిన ఎంతో మంది నాకు తెలుసు. వారందరినీ జీవితంలో మర్చిపోకుండా కళ్లలో పెట్టుకుని చూసుకుంటానని మాట ఇస్తున్నా. నేను జైల్లో ఉన్న సమయంలో మా పిల్లలకు అండగా నిలబడ్డ.. ముఖ్యంగా మా అత్తామామయ్యల గారికి, మా మదర్ కి, ఫాదర్ కి, జాగృతి కుటుంబానికి, తెలంగాణ కుటుంబానికి ధన్యవాదాలు. నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు “ అని అన్నారు.

# అఫ్గాన్, పాక్‌లలో నెత్తుటేర్లు

-మొదటిపేజీ తరువాయి

మరోవైపు- తాము 55 మంది పాక్ సైనికులను తుదముట్టించామని అఫ్గాన్ పేర్కొంది. అయితే తాజా దాడుల్లో తమ సైనికులు 12 మందే మరణించారని ఇస్లామాబాద్ చెప్పగా.. తమవారు 13 మందే ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు వెల్లడించడం గమనార్హం. దీంతో మృతుల సంఖ్య విషయంలో కొంత గందరగోళం నెలకొంది. అఫ్గాన్‌తో ప్రస్తుతం తాము ‘బహిరంగ యుద్ధం’లో ఉన్నామని పాకిస్థాన్ శుక్రవారం ప్రకటించింది. ఇస్లామాబాద్ సైన్యం ఈ నెల 22న అఫ్గాన్ సరిహద్దు ప్రాంతాల్లో భారీగా వైమానిక దాడులు చేపట్టింది. తమ దాడుల్లో 70 మంది ముష్కరులను హతమార్చామని నాడు వెల్లడించింది. అందుకు ప్రతీకారంగా అఫ్గాన్ గురువారం పాక్ సరిహద్దుల్లో విరుచుకుపడింది. దీంతో గురువారం అర్ధరాత్రి దాటాక అఫ్గాన్‌లోని కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్సులపై ‘ఆపరేషన్ గజబ్ లిల్ హక్’ పేరుతో ఇస్లామాబాద్ వైమానిక దాడులు నిర్వహించింది.

**మా ఓపిక నశించింది: పాక్ రక్షణ మంత్రి**

అఫ్గాన్‌తో బహిరంగ యుద్ధంలో ఉన్నట్లే తాము భావిస్తున్నామని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. “మా ఓపిక నశించింది. ఇక అఫ్గాన్‌తో బహిరంగ యుద్ధమే. మేం దూకుడుగా ముందుకెళ్తాం. తాలిబన్ల బలాలు, బలహీనతలన్నీ మాకు తెలుసు. నాటో బలగాల ఉపసంహరణ తర్వాత అఫ్గాన్‌లో శాంతి నెలకొంటుందనుకున్నాం. కానీ తాలిబన్లు అఫ్గాన్‌ను భారత వలస రాజ్యంగా మార్చేశారు. ప్రపంచం నలుమూలల నుంచి ఉగ్రవాదులను సమీకరించుకొని.. ఉగ్రవాదాన్ని ఎగదోయడం మొదలుపెట్టారు. అఫ్గానీలకు కనీస మానవహక్కులను కూడా తాలిబన్లు కల్పించలేదు. మహిళలకు ఇస్లాం కల్పించిన హక్కులను లాగేసుకున్నారు” అని ఆసిఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భీకర దాడులతో సరిహద్దుల్లో అఫ్గాన్‌కు చెందిన 73 పోస్టులను తాము ధ్వంసం చేశామని, మరో 18 పోస్టులను స్వాధీనం చేసుకున్నామని పాక్ సమాచార శాఖ మంత్రి అతావుల్లా తరార్ తెలిపారు. 115 యుద్ధట్యాంకులు, శతఘ్నులను కూడా ధ్వంసం చేశామన్నారు. తాలిబన్ల దాడుల్లో పాక్ సైనికులు 12 మందే మరణించారని పేర్కొన్నారు.

**పాక్ సైనికులను బంధించాం: అఫ్గాన్**

డ్యూరాండ్ రేఖ వెంబడి తాము జరిపిన ప్రతీకార దాడుల్లో 55 మంది పాక్ సైనికులు హతమయ్యారని అఫ్గాన్ రక్షణ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. మరికొందరిని బందీలుగా తీసుకున్నామనీ తెలిపింది. పాక్ సైన్యానికి చెందిన రెండు కీలక కార్యాలయాలు, 19 చెక్‌పోస్టులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. పాక్‌పై దాడులు ఇంకా ముగియలేదని స్పష్టం చేసింది. ఆ దేశ దాడుల్లో తమవారు 13 మందే మరణించారని పేర్కొంది.

**దేశ రక్షణలో రాజీ ఉండదు: షెహబాజ్ షరీఫ్**

బాహ్యశక్తుల దూకుడును అణచివేసే సత్తా తమ భద్రతాదళాలకు ఉందని పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రతి దురాక్రమణ యత్నానికి తగిన సమాధానం ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు.

**అఫ్గాన్లు మాతృభూమిని కాపాడుకుంటారు: హమీద్ కర్జాయ్**

అఫ్గాన్లు మాతృభూమిని కాపాడుకుంటారని అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ అన్నారు. తమ దేశంపై పాక్ దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. శత్రువులు చేసే ఎలాంటి దాడులనైనా అఫ్గాన్లు ఐకమత్యం, సాహసాలతో ఎదుర్కొంటారని ‘ఎక్స్’లో పేర్కొన్నారు.

**చైనా, రష్యా ఆందోళన**

అఫ్గాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో తుర్కియే, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులతో పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులను వారికి వివరించారు. తాజా పరిణామాలపై చైనా, రష్యా ఆందోళన వ్యక్తం చేశాయి. దౌత్యమార్గాల్లోనే వివాదాలను పరిష్కరించుకోవాలంటూ పాక్, అఫ్గాన్‌లకు పిలుపునిచ్చాయి.

# రూ.లక్ష కోట్లతో ఉద్యాన హబ్

-మొదటిపేజీ తరువాయి

స్థానంలో ఉంది. రాయలసీమలో ఉద్యాన పంటలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాం. 20 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలతో 400 మిలియన్ టన్నుల పండ్లు, కూరగాయలు ఉత్పత్తవుతున్నాయి. దీన్ని రాబోయే రోజుల్లో రెట్టింపు చేస్తాం.

కౌలు రైతులు పరిమితంగా సాగు చేయాలి

కౌలు రైతులు ఒక్కొక్కరు 30 నుంచి 40 ఎకరాలు సాగు చేస్తున్నారు. నష్టాలొచ్చినప్పుడు కోలుకోలేని స్థితికి వెళు తున్నారు. పరిమితంగా సాగు చేయాలి. వారికి అండగా నిలిచేలా అన్ని చర్యలు తీసుకుంటాం.

**ఏలూరు వద్ద కోకో సిటీ**

బర్లీ పొగాకు, ఉల్లి, కోకో, మామిడి తదితర పంటలకు రూ.500 కోట్లు మార్కెట్ జోక్యం కింద ఇచ్చి ఆదుకున్నాం. అన్ని వాణిజ్య పంటలూ సాగు చేయాలి. రైతుకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఏలూరు వద్ద ప్రపంచంలోనే మొదటి కోకోసిటీ రాబోతోంది. వ్యవసాయంలో యాంత్రీకరణకు ప్రాధాన్యమిస్తున్నాం. టెక్నాలజీ, నాలెడ్జి అందిపుచ్చుకుంటున్నాం. ప్రతి రైతుకు ఏఐ అగ్రానమిస్ట్ సహకారం అందించేలా చర్యలు తీసుకుంటాం.

**ఉచిత విద్యుత్తుకు రూ.13,722 కోట్లు**

రాష్ట్రవ్యాప్తంగా 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు పనిచేస్తున్నాయి. ఈ ఏడాది 69 వేల కనెక్షన్లు అదనంగా ఇచ్చాం. 2026-27లో ఉచిత విద్యుత్తుకు రూ.13,722 కోట్లు కేటాయించాం. పంటలకు 1,250 టన్నుల సూక్ష్మపోషకాలు సరఫరా చేశాం. 47 లక్షల మందికి పెట్టుబడి రాయితీగా రూ.310 కోట్లు ఇచ్చాం. ధాన్యం రైతులకు 24 గంటల్లోపే డబ్బు జమ చేస్తున్నాం. రికార్డు స్థాయిలో రూ.10,876 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,670 కోట్లు చెల్లించాం.

**2029 నాటికి 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యం**

రాష్ట్రవ్యాప్తంగా 8,168 గ్రామాల్లో 17.77 లక్షల ఎకరాల్లో 15 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 2029 నాటికి 50 లక్షల ఎకరాల్లో 40 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం విస్తరించేలా కార్యక్రమం చేపట్టాం. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆహారశుద్ధి రంగంలో రూ.14,232 కోట్ల పెట్టుబడులొచ్చాయి. పెద్దఎత్తున ఉపాధి వస్తుంది.

**జాతీయ వృద్ధిరేటు కంటే మనదే ఎక్కువ**

దేశంలో వ్యవసాయ వృద్ధి రేటు 0.39% కాగా మన రాష్ట్రంలో 7.83% ఉంది. జీడీపీలో వ్యవసాయ పరంగా 10% వాటా కలిగిన ఏకైక రాష్ట్రం మనదే. వైకాపా ఐదేళ్ల పాలనలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. వారికి అండగా నిలిచేలా విభిన్న కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర పది సూత్రాల్లో అగ్రిటెక్ ఒకటి. నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, టెక్నాలజీ, ప్రభుత్వ మద్దతు ద్వారా రైతుల్ని ముందుకు తీసుకెళు తున్నాం.

**వైకాపా పాలనలోనే ఎక్కువగా రైతు ఆత్మహత్యలు**

వైకాపా పాలనలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయి. మృతుల కుటుంబాలకు కనీసం పరిహారం కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.5.67 కోట్ల బకాయిలు చెల్లించాం. రైతులు అధైర్యపడొద్దు. అండగా ఉంటాం. ఎక్కడైనా ఆత్మహత్య చేసుకుంటే ఏ కారణంతో చేసుకున్నారో అధ్యయనం చేయిస్తున్నాం. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద రాష్ట్ర వాటా రూ.14 వేలు, కేంద్ర వాటా రూ.6 వేలు కలిపి రూ.20 వేలు ఇస్తున్నాం. వైకాపా హయాంలో ఇచ్చింది రూ.7,500 మాత్రమే. చెప్పినదాని కంటే తక్కువ ఇవ్వడమే కాక ఇతర పథకాల్లో కోత పెట్టారు. మత్స్యకారుల సేవలో పథకం కింద రూ.20 వేల చొప్పున రూ.242 కోట్లు అందించాం.

## బొత్సకు అస్వస్థత.. హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బంది రావడంతో ఆయన హైదరాబాద్‌లోని న్యూరాలజీ వైద్యుడితో ఫోన్‌లో మాట్లాడి ఆయన సూచన మేరకు హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుఝామున 2 గంటల సమయంలో ఆసుపత్రికి చేరుకున్నారు. వెంటనే వైద్యులు ఆయనకు పలు పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం బొత్స శాసనమండలికి రాకపోవడంతో ఆయన ఆరోగ్యం గురించి పలువురు సభ్యులు అసెంబ్లీ లాబీల్లో చర్చించుకున్నారు. మీడియాలో వస్తున్న వార్తలపై బొత్స స్పందించారు. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎవరూ కంగారు పడవద్దని అన్నారు. ఆయన గుండెకు 2012లో శస్త్ర చికిత్స జరిగింది. అప్పటి నుంచి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నా గతేడాది జూన్ 4న చీపురుపల్లిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. హైదరాబాద్ వెళ్లి మూడు నెలల పాటు విశ్రాంతి తీసుకున్నారు. తాజాగా మరోసారి ఆసుపత్రిలో చేరడంతో బొత్స మేనల్లుడు, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు శుక్రవారం హైదరాబాద్ వెళ్లి పరామర్శించారు. ఆయన కోలుకుంటున్నారని, ఆందోళన అవసరం లేదని చెప్పారు.

**బొత్స వేగంగా కోలుకోవాలి: లోకేశ్**

వైకాపా నేత బొత్స సత్యనారాయణ వేగంగా కోలుకోవాలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యం, పూర్తి శక్తితో ఆయన మళ్లీ తిరిగి రావాలని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌లో భూకంపం

కోల్‌కతా: బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.5 తీవ్రత నమోదైంది. దీని ప్రభావంతో సరిహద్దులోని పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాతో పాటు సమీప జిల్లాల్లో భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న కొందరు ఎమ్మెల్యేలు భూప్రకంపనల కారణంగా వీధుల్లోకి పరిగెత్తారు. మధ్యాహ్నం 1.22 గంటలకు ఈ భూకంపం సంభవించిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) తెలిపింది. భూమి ఉపరితలం నుంచి 10 కి.మీల లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. బంగ్లాదేశ్‌లోని నయాబజార్ అనే ప్రాంతంలో ఈ భూకంప కేంద్రం ఉందని, ఇది కోల్‌కతాకు 100 కి.మీల దూరంలో ఉందని తెలిపింది.

## కాంగ్రెస్ ఎన్ని చొక్కాలు చించుకున్నా.. మేం దేశ ప్రగతికి కృషిచేస్తూనే ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ఆ చర్య ద్వారా హస్తం పార్టీ మేధోపరమైన దివాలాకోరుతనాన్ని బయటపెట్టుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్ని చొక్కాలు చించుకున్నా.. దేశ ప్రగతి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తూనే ఉంటుందని ఉద్ఘాటించారు. దిల్లీలో ‘న్యూస్18 రైజింగ్ భారత్ సమిట్’ను ఉద్దేశించి మోదీ శుక్రవారం ప్రసంగించారు. కాంగ్రెస్‌కు మిలీనియల్స్ ఇప్పటికే గుణపాఠం నేర్పారని, ప్రస్తుతం జెన్-జడ్ కూడా అందుకు సిద్ధమవుతున్నారని వ్యాఖ్యానించారు. ఏఐ సమిట్ వద్ద నిర్భయంగా నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ ‘బబ్బర్ షేర్’ల పట్ల తనకు గర్వంగా ఉందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యపై ప్రధాని స్పందించారు. “కొత్త పార్లమెంటు భవనంపై ఉన్న బబ్బర్ షేర్ల (సింహాల) విగ్రహాలను విపక్ష పార్టీ ఇష్టపడటం లేదు. కానీ వాళ్ల బబ్బర్ షేర్లు ప్రజలు విసిరే చెప్పుల నుంచి తప్పించుకునేందుకు పరుగు తీస్తున్నారు” అంటూ చురకలంటించారు. ఏఐ సమిట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలను కొంతమంది వెక్కిరించడాన్ని ఉద్దేశించి మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. హస్తం పార్టీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎప్పుడూ మహాత్మాగాంధీ పేరును వాడుకుంటుంటుందని ఆయన ఆరోపించారు. ఏదైనా మంచి జరిగినప్పుడు మాత్రం ఒకే కుటుంబానికి ఆ ఘనతను కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

## రెడ్ బుక్‌లో జగన్ పేరు ఉందో, లేదో త్వరలో తెలుస్తుంది

ముంబయిలో ఏబీపీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జరిగిన ‘ఐడియాస్ ఆఫ్ ఇండియా - 2026’ సదస్సులో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పలు కీలక అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా, గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పేర్లతో తాను నిర్వహిస్తున్న ‘రెడ్ బుక్’లో మాజీ ముఖ్యమంత్రి జగన్ పేరు ఉందో లేదో త్వరలోనే తెలుస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను, సాధారణ ప్రజలను అక్రమ కేసులతో తీవ్రంగా వేధించారని లోకేశ్ ఆరోపించారు.చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులు, వారిని ప్రోత్సహించిన రాజకీయ నాయకులు, చిత్రహింసలకు గురిచేసిన వారి పేర్లను రెడ్ బుక్‌లో నమోదు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు. అయితే, ఈ జాబితాలో జగన్ పేరు ఉందా లేదా అనే విషయంపై ఉత్కంఠ రేపుతూ, ఆ విషయం త్వరలోనే తేలుతుందని వ్యాఖ్యానించారు.

## పాలు-నీళ్లు కూడా ప్రాణాంతకమా?

-మొదటిపేజీ తరువాయి

కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకం” అని పేర్కొన్నారు.

**ఎక్స్ వేదికగా వైయస్ జగన్ ఏమన్నారంటే..**

ఎవరైనా బ్రతకడం కోసం పాలు, నీళ్లు తాగుతారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ రెండూ ప్రాణాంతకం అవుతున్నాయి. పలు చోట్ల కల్తీ పాలు, కలుషిత నీరు తాగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో అత్యవసరమైన ఆ రెండింటి పేరు వింటేనే ఉలిక్కిపడే పరిస్థితి రాష్ట్రంలో ఉత్పన్నమైంది. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు పాలనలో డయేరియా, ఫుడ్ పాయిజన్ ఘటనలు తరుచూ వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రంలో కుప్పకూలిన ప్రజారోగ్య వ్యవస్థకు ఆ ఘటనలు అద్దం పడుతున్నాయి. పరిపాలనపై చంద్రబాబు పూర్తిగా తన పట్టు కోల్పోగా, మిగిలిన వారంతా ప్రతిపక్షంపై బురద చల్లడం, నిత్యం అసత్య ప్రచారం చేయడంతో పాటు, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కడికక్కడ స్వార్థ ప్రయోజనాలు ఆశించి పని చేస్తూ.. ప్రజారోగ్యం, వారి రక్షణ వంటి వాటికి పూర్తిగా మంగళం పాడుతున్నారు.

కురుపాం గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 16 మంది విద్యార్థినులు డయేరియాతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఐదుగురిని ఆస్పత్రికి తరలించారు. ఇదే పాఠశాలలో గతంలో కలుషిత నీటి కారణంగా పచ్చకామెర్లతో ఇద్దరు బాలికలు మృతి చెందగా, దాదాపు 100 మంది విద్యార్థినులు ఆస్పత్రి పాలయ్యారు. అంత దారుణంగా ఘటనలు చోటు చేసుకున్నా, సమస్య శాశ్వత పరిష్కార దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అప్పుడు ఆ విధంగా వ్యవస్థ దారుణంగా విఫలం కాగా, మళ్లీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉత్పన్నమైంది.టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గత 14 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా హాస్టళ్లు, విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్, కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్రత వల్ల వ్యాధుల వంటి ఘటనలు దాదాపు 25 చోటు చేసుకున్నాయి. వాటి వల్ల 15 జిల్లాల్లో 900 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇదే విషయాన్ని జాతీయ మీడియా సైతం ప్రముఖంగా ప్రచురించింది. పూర్తిగా కొరవడిన పరిశుభ్రత, కలుషిత నీరు, ఆహారం, హాస్టళ్లలో దారుణ పరిస్థితులను జాతీయ మీడియా కూడా ఎండగట్టింది.

# విడాకుల కోసం కోర్ట్ లో పిటిషన్ దాఖలు చేసిన నటుడు విజయ్ భార్య



**ఇంటర్నెట్ డెస్క్: పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన భార్య సంగీత విజయ్ చెంగల్ పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

విజయ్ భార్య సంగీత విడాకులు కోరుతూ చెంగల్ పట్టు లోని ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్ లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా ఏప్రిల్ 20 వ తేదీన కోర్టుకు హాజరు కావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. విజయ్, సంగీత వివాహం 1999 లో జరిగింది. సంగీత లండన్ కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు, ఆ పరిచయం ప్రేమగా మారింది, కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు, ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అయితే, వివాహ మైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభ మైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యల పై త్రిష తీవ్రంగా స్పందించడం, ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో విజయ్ - త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటు చేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితం పై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవర పరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు. కొందరు ఇది వ్యక్తిగత విషయం అని వ్యాఖ్యానిస్తుండగా, మరికొందరు పూర్తి వివరాలు వెలుగు లోకి రావాలని కామెంట్స్ చేస్తున్నారు.

# కేజ్రీవాల్, సిసోడియా, కవిత లకు భారీ ఊరట

**న్యూ దిల్లీ  పెన్ సత్తా, ఫిబ్రవరి 27::** దేశ రాజకీయాలను ఊపేసిన లిక్కర్ పాలసీ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, తెలంగాణ నేత కవితకు భారీ ఊరట లభించింది. వారి పై ఎక్సైజ్ పోలీసుల అభియోగాలను దిల్లీ కోర్టు శుక్రవారం కొట్టివేసింది.  ఎక్సైజ్ పాలసీలో ఎటువంటి కుట్ర లేదా నేరపూరిత ఉద్దేశ్యం లేదు అని కోర్టు వ్యాఖ్యానించింది. సిబిఐ చార్జ్‌షీట్‌ను పరిగణ లోకి తీసుకోవడానికి నిరాకరించింది.  ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలతో పాటు మరో 21మందిని కూడా విడుదల చేసింది. చార్జిషీట్‌లో ఆధారాలు లేని అనేక లోపాలు ఉన్నాయని ప్రత్యేక జడ్జి జితేంద్ర సింగ్ అన్నారు.  ఇది 2021-22 లో ఆప్ ప్రభుత్వం ప్రారంభించిన మద్యం పాలసీ నాటి కేసు. కేజ్రీవాల్ ప్రభుత్వ హయాంలో గతంలో ఉన్న మోడల్ కంటే చాలా ఎక్కువ ఆదాయాన్ని అందిస్తుందని పేర్కొంది. అనంతరం దిల్లీ ప్రభుత్వం దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే.



# జగన్ హయాంలో పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి టీజీ భరత్




**అమరావతి,  పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** జగన్ హయాంలో 913 కంపెనీలు రాష్టం నుంచి వెళ్లిపోయాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. జగన్ హయాంలో పారిశ్రామిక ప్రగతి ఎలా ఉందో ఆర్బీఐ నివేదిక ద్వారా అర్థమవుతోందని పేర్కొన్నారు. 2019 నుంచి 2020 సంవత్సరంలో ఏపీలో 16,924 పరిశ్రమలు ఉంటే, 2023 నుంచి 2024 కు వచ్చే సరికి 16,011 పరిశ్రమలు ఉన్నాయని ప్రస్తావించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రతి ఏడాది కూడా పరిశ్రమలు పెరిగాయని మంత్రి టీజీ భరత్ వివరించారు. జగన్ హయాంలో ఏపీలో పారిశ్రామికవేత్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పారిశ్రామికదారులు ఏపీ నుంచి వెళ్లిపోతే.. జగన్ అండ్ కో మాత్రం ఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏపీ పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ భేటీ ద్వారా తాము ఆమోదించామని మంత్రి టీజీ భరత్ ప్రస్తావించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. చంద్రబాబు బ్రాండ్ చూసి ఏపీకి పెట్టుబడులు క్యూ కడుతున్నాయని ఉద్ఘాటించారు. తొమ్మిది నెలల్లో దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఆ తర్వాతి స్థానంలో ఉన్న రాష్ట్రాలు మనకంటే చాలా తక్కువగానే పెట్టుబడులను ఆకర్షించాయని పేర్కొన్నారు. వైసీపీ నేతల మాయమాటలని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి టీజీ భరత్ విమర్శించారు.

# భారీ వాహన చోదకులలకు ఉచిత కంటి పరీక్షలు

**శేరిలింగంపల్లి,  పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** :రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్లో ఈరోజు 'అరైవ్ అలైవ్ క్యాంపెయిన్2026' ఫేజ్2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు.

సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతిఒక్కరూ బాధ్యతతో 'డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్' పాటించాలన్నారు.

అనంతరం ట్రాఫిక్ డీసీపీ-1 రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు.

ట్రాఫిక్ డీసీపీ - 2 శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.

ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ.. దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ - 1 రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ - 2 శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్  శ్రీధర్, ఆర్‌సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు  ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు, నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు,  గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్‌ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముంబయి చేరుకున్న కెనడా ప్రధాని మార్క్ కార్నీ




**ముంబయి:  పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** నాలుగు రోజుల భారత్ పర్యటనలో భాగంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారం ముంబయి చేరుకున్నారు. నేడు కార్నీ ముంబయి లోని పలువురు వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం ముంబయి లోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం న్యూ దిల్లీ చేరుకోనున్న మార్క్ కార్నీ, సోమవారం ప్రధాని మోదీ, విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జయశంకర్‌తో వేర్వేరుగా సమావేశం కానున్నారు. భారత్ తో పలు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోనున్నారు. సోమవారం కెనడాకు తిరిగి వెళ్లే ముందు భారత్-కెనడా సిఇఒ ఫోరమ్ లో మార్క్ కార్నీ ప్రసగించనున్నారు.

## భారత్ నుండి కోడి మాంసం, గుడ్ల దిగుమతిని నిషేధించిన సౌదీ అరేబియా




**ఇంటర్నెట్ డెస్క్:  పెన్ సత్తా, ఫిబ్రవరి 27:**భారతదేశంతో సహా 40 దేశాల నుండి కోడి మాంసం, గుడ్ల దిగుమతిని సౌదీ అరేబియా నిషేధించింది. ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ ఈ నిషేధాన్ని విధించింది. ప్రజారోగ్యాన్ని కాపాడటానికి, దేశీయ మార్కెట్లో ఆహార భద్రతను నిర్ధారించడానికి ఈ చర్య తీసుకుంది. 40 దేశాలలో విధించిన పూర్తి నిషేధంతో పాటు, 16 దేశాల లోని కొన్ని ప్రాంతాలలో పాక్షిక ఆంక్షలు కూడా విధించింది. భారత దేశం తో పాటు, ఆఫ్ఘనిస్తాన్, జర్మనీ, ఇండోనేషియా, ఇరాన్, బంగ్లాదేశ్, చైనా, ఇరాక్, పాలస్తీనా, దక్షిణాఫ్రికా, యుకె, ఈజిప్ట్, పాకిస్తాన్, వియత్నాం సహా 40 దేశాలు పూర్తి నిషేధం విధించాయి. అయితే, ఈ తాత్కాలిక నిషేధం వేడి-ప్రాసెస్ చేయబడిన పౌల్ట్రీ ఉత్పత్తులకు వర్తించదని సౌదీ అరేబియా తెలిపింది.

## వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,  పెన్ సత్తా, ఫిబ్రవరి 27:**  రాష్ట్ర అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ పై మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగించారు. వ్యవసాయంలో డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 11.64 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతన్నా మీకోసం పేరుతో ఇటీవల వారోత్సవాలు నిర్వహించామన్నారు. 22.5 లక్షల పంపు సెట్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ కోసం రూ.13,720 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు. వరి, చెరకు వంటి పంటలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 31.21 లక్షల హెక్టార్లు కాగా, 33.03 లక్షల హెక్టార్లు సాగు జరిగిందన్నారు. రబీలో 22.08 లక్షల హెక్టార్లు సాగైందని తెలిపారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్ పై దృష్టి సారించామని చెప్పారు. గతేడాది చాలా పంటల ధరలు తగ్గిపోయాయని, పొగాకు వంటి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చరిత్ర సృష్టించామని చెప్పారు. మిర్చి ధర తగ్గినప్పుడు జగన్ గుంటూరు వెళ్లి ఆందోళన చేశారని, కానీ ఈ ఏడాది ధర పెరిగినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి కదా అని వ్యాఖ్యానించారు. ష్రింప్ ఎక్స్‌పోర్టుల్లో అమెరికా సుంకాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు సుంకాల పై రిలాక్సేషన్ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ హార్టికల్చర్ చేసేందుకు ముందుకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## తాలిబన్లను నలిపేస్తామన్న పాకిస్తాన్ ప్రధాని



**ఇంటర్నెట్ డెస్క్: పెన్ సత్తా, ఫిబ్రవరి 27:**పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య యుద్ధం తీవ్రతరమౌతోంది. అఫ్ఘానిస్తాన్ లోని పలు నగరాల పై పాక్ వైమానిక దాడులు చేసింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో పలు పేలుళ్లు సంభవించాయి. విమానాల శబ్దాలు వినిపించాయి. మిస్సైళ్ల మోతలతో ఉలిక్కిపడింది కాబుల్. మరో ప్రధాన నగరం కాందహార్ తో పాటు పాకిస్తాన్ తో సరిహద్దులను పంచుకుంటోన్న పక్టికాలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. మెరుపుదాడులతో ఆఫ్ఘనిస్తాన్ నగరాలు అట్టుడికిపోయాయి. దీన్ని సమర్ధవంతంగా తిప్పికొడుతోంది ఆఫ్ఘనిస్తాన్ లోని తాలిబన్ ప్రభుత్వం. సరిహద్దుల పై విరుచుకుపడుతోంది. పాకిస్తాన్ సైన్యానికి చెందిన పలు క్యాంప్ లను స్వాధీనం చేసుకుంది. తమ గగనతలం లోకి ప్రవేశించిన జేఎఫ్-17 పాకిస్తాన్ యుద్ధ విమానాన్ని ఆఫ్ఘన్ బలగాలు కూల్చివేశాయి. తూర్పు, ఆగ్నేయ సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. నాలుగు గంటల ఆపరేషన్‌లో రెండు పాక్ సైనిక స్థావరాలు, 19 అవుట్ పోస్టులు ధ్వంసం అయ్యాయి. కొన్నింటిని స్వాధీనం చేసుకున్నాయి. ఈ పరిణామాల పై పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తెర మీదికి వచ్చారు. ఆఫ్ఘనిస్తాన్‌కు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. తాలిబన్లను దురాక్రమణదారులుగా అభివర్ణించారు. తమ సాయుధ బలగాలు వారిని చిత్తు చేయగలవని తేల్చి చెప్పారు. తాలిబన్లను నలిపేస్తామని స్పష్టం చేశారు. ఈ దిశగా ఇప్పటికే తమ సైన్యం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సరిహద్దులు దాటుకుని ఆఫ్ఘనిస్తాన్ భూ భాగం పై మరిన్ని దాడులు ఉంటాయని అన్నారు. తమ బలగాలకు ఎలాంటి దురాక్రమణ ఆశయాల నైనా అణచివేసే పూర్తి సామర్థ్యం ఉందని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. పాకిస్తాన్ ప్రభుత్వ ఎక్స్ ఖాతాలో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. దేశ ప్రజలందరూ తమ సాయుధ బలగాలకు భుజం భుజం కలిపి నిలబడతారని చెప్పారు. వెనుకంజ వేసే ప్రసక్తే ఉండబోదని అన్నారు. సరిహద్దులను పంచుకుంటోన్న ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు పదేళ్ల కనిష్ట స్థాయికి చేరినట్టయింది.. తాజా దాడులతో వివాదాస్పద డ్యూరాండ్ రేఖను ఆఫ్ఘనిస్తాన్ గుర్తించకపోవడం, తాలిబన్ ప్రోత్సాహిత తెహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్తాన్ (టీటీపీ) తమ దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను విస్తరింపజేయడం ఈ పరిణామాలకు దారి తీసింది. కొద్దిరోజుల కిందటే ఈ రేఖ వెంబడి అనేక ప్రాంతాల్లో వైమానిక దాడులు చోటుచేసుకున్నాయి. ఇప్పుడిది యుద్ధం దాకా వెళ్లింది.

## ఒంగోలు జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది యార్లగడ్డ

- ఒంగోలు జాతి పశువులకు ప్రపంచ స్థాయి గుర్తింపు ఉంది యార్లగడ్డ
- ప్రస్తుతం రాష్ట్రం లో ఈ జాతి సంఖ్య రెండు మూడు వేలకు పడిపోయింది యార్లగడ్డ.
- పశు ప్రదర్శనలు నిర్వహించి పశు పోషకులకు ప్రోత్సాహకాలు అందజేయాలి.
- తిరుపతి దేవస్థానం ద్వారా ఒంగోలు ఆవుల సంరక్షణ బాధ్యత చేపట్టాలి యార్లగడ్డ.





**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణ మైన ఒంగోలు జాతి పశువులు ప్రస్తుతం అంతరించిపోయే దశలో ఉన్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంబి పై ఉందని గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన అసెంబ్లీ లో మాట్లాడుతూ ఒంగోలు జాతి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, మన రాష్ట్రంలో పుట్టిన ఈ జాతిని బ్రెజిల్ దేశం 'నెలోర్' పేరుతో అభివృద్ధి చేసి మాంసం ఎగుమతుల్లో అగ్రస్థానంలో నిలిచిందని, ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇది వెన్నెముకగా మారిందని గుర్తుచేశారు. అయితే మన రాష్ట్రంలో క్రాస్ బ్రీడింగ్, అక్రమ రవాణా, సరైన మౌలిక సదుపాయాల లేమి కారణంగా ఈ జాతి సంఖ్య రెండు నుంచి, మూడు వేల వరకు పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేల సంఖ్యలో ఒంగోలు ఆవులు పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు అక్రమంగా తరలిపోయాయని విమర్శించారు. జాతి సంరక్షణ కోసం ప్రతి ఒంగోలు ఆవుకు ఆర్ఎఫ్ఐడీ డిజిటల్ ట్యాగింగ్ చేసి ట్రాకింగ్ వ్యవస్థ అమలు చేయాలని, రాష్ట్ర సరిహద్దుల్లో కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే హర్యానా, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల తరహాలో పశు ప్రదర్శనలు నిర్వహించి ఉత్తమ పశువులకు రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఒంగోలు ఆవుల సంరక్షణ బాధ్యత చేపట్టాలని, స్వచ్ఛ మైన దేశవాళీ ఆవు నెయ్యితో స్వామివారికి నైవేద్యం సమర్పించే అవకాశం కల్పించాలని సూచించారు. రైతులకు ఎలైట్ దూడల కొనుగోలు పై 100 శాతం బీమా మరియు సబ్సిడీ కల్పిస్తేనే ఈ విశిష్ట జాతిని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన సభ


# ఉంగిలి చూపిస్తే పిడికిలితో కొడతాం

- పాక్‌కు ఆఫ్ఘన్ ఆర్మీ చీఫ్ మాస్ వార్నింగ్!



**పాకిస్థాన్, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** ఆఫ్ఘనిస్థాన్ మధ్య సరిహద్దు వివాదం ఇప్పుడు పూర్తి స్థాయి యుద్ధంగా మారుతోంది. రెండో రోజుకు చేరుకున్న ఈ పోరులో ఇరుదేశాలు భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని చవి చూస్తున్నాయి. తాజాగా ఆఫ్ఘన్ ఆర్మీ చీఫ్ ఫసీహుద్దీన్ ఫిత్రత్ పాకిస్థాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. 12 మంది సైనికులు మృతి, అంగీకరించిన పాకిస్థాన్ శుక్రవారం పాకిస్థాన్ సైన్యం నిర్వహించిన ప్రెస్ మీడియాలో కీలక విషయాలను వెల్లడించింది. ఆఫ్ఘన్ దాడుల్లో తమ వైపు 12 మంది సైనికులు మరణించారని, ఒక సైనికుడు గల్లంతవ్వగా, మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారికంగా అంగీకరించింది. అయితే తాము జరిపిన ఎదురుదాడుల్లో 274 మంది ఆఫ్ఘన్ పోరాట యోధులను మట్టు బెట్టినట్లు పాక్ ప్రకటించింది. అంతే కాకుండా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన 73 చెక్ పోస్టులను ధ్వంసం చేశామని. 18 పోస్టులను తమ ఆధీనం లోకి తీసుకున్నామని పాక్ ఆర్మీ పేర్కొంది. ఉంగిలి చూపిస్తే, పిడికిలితో కొడతాం అని ఆఫ్ఘనిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫసీహుద్దీన్ ఫిత్రత్ పాక్ మిలిటరీ నాయకత్వాన్ని ఉద్దేశించి సంచలన కామెంట్స్ చేశారు. పాకిస్థాన్ మా దేశ భూభాగం పై ఉంగిలి చూపిస్తే.. మేము పిడికిలితో సమాధానం చెబుతాం. మా భూభాగం పై జరిగే ఏ ఒక్క దాడిని కూడా మేము వదిలిపెట్టం. ఒకవేళ పాక్ తన దురాగతాలను కొనసాగిస్తే.. ఇస్లామాబాద్ లోని ప్రధాన కేంద్రాల్లో కూడా మీరు సురక్షితంగా ఉండలేరు అని ఆయన హెచ్చరించారు. పాక్ రాజధానిలో ఆఫ్ఘన్ ఎయిర్ స్ట్రైక్స్ ఆఫ్ఘన్ దళాలు శుక్రవారం పాకిస్థాన్ గుండెల్లో నిద్రపోయాయి. ఇస్లామాబాద్ లోని పాక్ ప్రధాని నివాసానికి కేవలం 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒక ఆర్మీ క్యాంప్ పై ఆఫ్ఘన్ దళాలు వైమానిక దాడులు చేశాయి. వీటితో పాటు ఖైబర్ పఖ్తుంఖ్వాలోని నౌషెరా, జమ్రూద్, అబోటాబాద్ ప్రాంతాల్లో కూడా ఆఫ్ఘన్ ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించి పాక్ బలగాలను కోలుకోలేని దెబ్బ తీశాయి. ఇరు దేశాల వాదనలు ఇలా.. యుద్ధం నేపథ్యంలో ఇరు దేశాలు పరస్పర దాడుల పై భిన్నమైన గణాంకాలను విడుదల చేస్తున్నాయి. తమ దాడుల్లో 55 మంది పాక్ సైనికులు మరణించారని, తమ వైపు కేవలం 8 మంది మాత్రమే అమరులయ్యారని ఆఫ్ఘన్ పేర్కొంది. ఆఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వాన్ని ఒక అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ గా పాక్ అభివర్ణించింది. తమ ప్రతిదాడిలో ఆఫ్ఘన్‌కు చెందిన 115 ట్యాంకులు, ఆర్టిలరీ గన్‌లను ధ్వంసం చేశామని చెప్పుకొచ్చింది. ప్రజల్లో ఆగ్రహం జిహాద్‌కు సిద్ధం పాకిస్థాన్ వైఖరి పై ఆఫ్ఘనిస్థాన్ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాకిస్థాన్‌ను ఇస్లాం, మానవత్వానికి శత్రువు గా ఆఫ్ఘన్ పౌరులు అభివర్ణిస్తున్నారు. తమ నేతలు పిలుపునిస్తే దేశ రక్షణ కోసం 'జిహాద్' చేయడానికి కూడా తాము సిద్ధమని అక్కడి ప్రజలు నినదిస్తున్నారు. ఆఫ్ఘన్ హోం మంత్రి సిరాజుద్దీన్ హక్కానీ కూడా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటం చేస్తామని ప్రకటించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆంధ్ర యూనివర్సిటీ ఒక గర్వకారణం యార్లగడ్డ




- విశ్వవిద్యాలయానికి భారీగా నిధులు కేటాయించి, మరింత బలోపేతం చేయండి.
- ఆంధ్ర యూనివర్సిటీని 'టాప్-10' లోకి తీసుకువస్తాం మంత్రి నారా లోకేష్ హామీ.
- గత ఐదేళ్ల పాలన లో ఆంధ్ర యూనివర్సిటీని వైకాపా పార్టీ కార్యాలయంగా మార్చారు.
- విజిలెన్స్ విచారణ పూర్తి అవ్వగానే అక్రమాలకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకుంటాం లోకేష్.

**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) ఒక గర్వకారణమని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజక వర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 1923 లో స్థాపించబడిన ఆంధ్ర బ్యాంక్ వేరే బ్యాంకులో విలీనమై తన పేరును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రానికి ఆంధ్ర అనే పేరు మీద గర్వకారణంగా మిగిలింది కేవలం ఆంధ్ర యూనివర్సిటీ ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ చారిత్రక విశ్వవిద్యాలయానికి భారీగా నిధులు కేటాయించి, మరింత బలోపేతం చేయాలని మంత్రి నారా లోకేష్ ను కోరారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన లో ఆంధ్ర యూనివర్సిటీని వైకాపా పార్టీ కార్యాలయంగా మార్చడం వల్ల దాని ప్రతిష్ట మసకబారిందని విమర్శించారు. ఫలితంగా 2019 లో 29 వ స్థానంలో ఉన్న ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, 2023 నాటికి 76 వ స్థానానికి పడిపోయిందని వివరించారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక తీసుకున్న చర్యలతో ప్రస్తుతం మళ్ళీ 41 వ ర్యాంకుకు చేరుకుందని, త్వరలోనే దీనిని దేశంలోని టాప్-10 యూనివర్సిటీల జాబితాలోకి చేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఏయూలో జరిగిన అక్రమాల పై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, రాబోయే 45 రోజుల్లో నివేదిక రాగానే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. యూనివర్సిటీల్లో సిబ్బంది నియామకాలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పై స్పష్టత కోసం 30 రోజుల్లో మ్యాన్ పవర్ ఆడిట్ పూర్తి చేస్తామన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 100 ఏళ్ల వేడుకలను రాష్ట్రస్థాయిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్యల ద్వారా ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకువచ్చి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## పదవికే వన్నే తెచ్చే నాయకుడు బాల కోటయ్య ఎంపీ కేశినేని





- ఘనంగా ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం ప్రారంభోత్సవం.
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని).

**విజయవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు నూతన కార్యాలయం విజయవాడ ఎన్టీఆర్ అడ్మిన్ భవన్ ఎరైవల్ బ్లాక్ (బస్ స్టాండ్) 4 వ ఫ్లోర్ లో శుక్రవారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ బాల కోటయ్య ను, డైరెక్టర్ లను ఎంపీ శివనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చైర్మన్ బాల కోటయ్య కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందిస్తూ సత్కరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ నిస్వార్థ పరుడైన ప్రజా సేవకుడు పోతుల బాల కోటయ్య ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించటం ఎంతో సంతోషంగా వుందన్నారు. నిరంతరం ప్రజా సేవకుడిగా ఏ పదవీ ఆశించకుండా పనిచేసిన పోతుల బాల కోటయ్య కు సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా పదవి రావడం ఆ పదవికే వన్నె చేకూరినట్లుగా భావిస్తున్నన్నారు. నూతన కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దగ్గర సైతం బాలకోటయ్య చేసిన మహత్తర ప్రతిపాదన చర్చకు వచ్చిందన్నారు. బాలకోటయ్య చెప్పిన విధంగా అన్ని సంక్షేమ హాస్టల్స్ కు భారత రాజ్యంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ నివాసం పేరు రాజగృహ పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారన్నారు. డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం పాటుపడే వ్యక్తులంగా పోతుల బాల కోటయ్య ఇచ్చిన సూచనలను అమలు చేసేందుకు కృషి చేస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు. చైర్మన్ పోతుల బాల కోటయ్య మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్ని సహకారంతో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ గా శాఖ అభ్యున్నతికి పాటుబడతా అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నా పై ఉంచిన నమ్మకానికి అణుగుణంగా పనిచేస్తా అని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని సంక్షేమ హాస్టల్ ల స్థితిగతులు బాగోగుల పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరంగా నివేదిక ఇవ్వడం జరిగిందని, వసతి గృహాలకు రాజగృహ పేరు పెట్టేందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, ఉపాధ్యక్షుడు రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు గూడపాటి పద్మ శేఖర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, విజయవాడ అర్బన్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు జీవీ నరసింహా రావు పాల్గొన్నారు.

# విజయవాడ గ్రేటర్ అయ్యేలోపు ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి చేస్తాము ఎంపీ కేశినేని





- 9 వ డివిజన్ లో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్.
- నేషనల్ హైవే, కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలన.
- బెంజ్ సర్కిల్ పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పూర్తిస్థాయిలో చర్యలు.
- పటమట లంక నుంచి ఎమ్.జి రోడ్డు కి ఫ్లై ఓవర్ కింద రోడ్డు ఏర్పాటు.
- మార్చి 15 వ తేదీన ఎ.కొండూరు మండలంలో వాటర్ ట్యాంకులు ప్రారంభోత్సవం.
- కమ్యూనిస్టు నాయకులు నిర్మాణాత్మక విమర్శలు చేయాలని ఎంపీ సూచన.

**విజయవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** విజయవాడ గ్రేటర్ కాక ముందే తాగునీటి, స్ట్రామ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలతో పాటు నగరాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన రావు, సుజనా చౌదరిలతో కలిసి కృషి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధి లోని 9 వ డివిజన్ లోని ప్రధాన రద్దీ ప్రాంత మైన బెంజ్ సర్కిల్, లారీ ఓనర్స్ హాల్, జ్యోతి కన్వెన్షన్ హాల్ పరిసరాల్లో వాహనాలు, స్థానికులు రాకపోకలు సాగించడానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకునేందకు శుక్రవారం నేషనల్ హైవే పిడి తో కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు పడుతున్నాయని వెల్లడించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అభ్యర్ధన మేరకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, చెన్నుపాటి గాంధీ తదితరులు జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్, కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్లతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించటం జరిగిందన్నారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తొలగించిన లారీ ఓనర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపం పార్కింగ్ స్థలం సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పటమటలంక వాసులు స్క్యూ-బ్రిడ్జ్ కింద నుంచి ఇటువైపునకు రావడానికి వీలుగా రోడ్డు మార్గం కావాలని నేషనల్ హైవే అధికారులను కోరగా అందుకు సమ్మతించినట్లు తెలిపారు. హైవే వెంట గ్రీనరీ అభివృద్ధికి ముందు కొచ్చినందుకు లారీ ఓనర్స్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మున్సిపల్, నేషనల్ హైవే శాఖలతో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. రెండు నెలల్లో ప్రస్తుత సమస్యల పరిష్కారానికి చర్యలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్త బస్ స్టాండ్ నుంచి స్క్రూ బ్రిడ్జి వరకు, అలాగే కనకదుర్గమ్మ వారధి వద్ద జనాలు దిగేందుకు, ఎక్కేందుకు వీలుగా ఫ్లై ఓవర్ నిర్మాణానికి ప్రతిపాదన సమర్పించామని వెల్లడించారు. దీనికి సంబంధించి 'ఇన్ ప్రిన్సిపల్'గా మినిట్స్ నమోదు చేసి అధికారులకు పంపినట్లు తెలిపారు. అంతకు ముందు గద్దె రామ్మోహన్ రావు తో కలిసి ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం లభిస్తే ఫ్లై ఓవర్ నిర్మాణం వేగవంతమవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో కృష్ణలంక ప్రాంతానికి చెందిన లక్షన్నర మందికి పైగా ప్రజలకు ఎంతో ప్రయోజనంగా వుంటుందని పేర్కొన్నారు. వెస్ట్రన్ బైపాస్ పూర్తి కావడం, బెంజ్ సర్కిల్ నుంచి గంగూరు వరకు, అలాగే బెంజ్ సర్కిల్ నుంచి కొత్త బస్ స్టాండ్ వరకు ప్రతిపాదిత ఫ్లై ఓవర్లు పూర్తి అయితే నగర ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు నిర్మాణత్మక విమర్శులు చేయాలి. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, తాను కృష్ణ లంకలో అండర్‌పాస్‌ల నిర్మాణం పై పదే పదే విజ్ఞప్తి చేయడంతో జాతీయ రహదారి అధికారులు రాణిగారి తోట వద్ద సబ్‌వేను మంజూరు చేశారని తెలిపారు. ప్రమాదాలకు కేంద్రంగా మారిన ఆ ప్రాంతంలో భద్రతా సమస్యలు సబ్‌వే నిర్మాణంతో తొలగిపోతాయని చెప్పారు. శుక్రవారం టెండర్లు తెరవనున్నట్లు వెల్లడించారు. ఈ దశలో ఇప్పుడే నిద్ర లేచినట్లు సిపిఐ, సిపిఎం ఎందుకు ధర్నాలు చేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. గత ఐదేళ్లలో నగర అభివృద్ధి పై స్పందించని సీపీఐ, సీపీఎం నాయకులు ప్రస్తుతం విమర్శలు చేయడం విచారకరమని అన్నారు. నిర్మాణాత్మక విమర్శలు స్వాగతిస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని సూచించారు. నగరాభివృద్ధికి రూ.3 వేల కోట్ల తో డి.పి.ఆర్. తయారు చేయటానికి ఒప్పు కోని మున్సిపల్ కౌన్సిల్ నగరానికి పట్టిన చీడ అంటూ మండిపడ్డారు. మరో పది రోజుల్లో ఆ చీడ పోతుందని ఆర్.యు.బి, ఆర్.వో.బి, సబ్ వే లు, డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ లకు సంబంధించిన డిపిఆర్ లు రెడీ అవుతున్నాయన్నారు. అలాగే జి.కొండూరు పరిసర ప్రాంతాల్లో 18 గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం చేపట్టిన వాటర్ ట్యాంకులు మార్చి 15 ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారం లోకి వచ్చిన నాటి నుంచి కిడ్నీ బాధితుల కోసం ట్యాంకర్లతో మంచి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. నిలిచిపోయిన కాంట్రాక్టులను పునఃప్రారంభించి పనులు వేగవంతం చేశామని వెల్లడించారు. ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది నుంచి నీటిని సరఫరా చేసే ప్రాజెక్ట్‌కు చివరి దశ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మార్చి 15కల్లా అన్ని గ్రామాల్లో, అన్ని హ్యాబిటేషన్స్ లోనూ ఎక్కడైతే షెడ్యూల్ ట్రైబ్స్ ఉన్నారో ఇబ్రహీంపట్నం నుంచి కృష్ణనది నీళ్లు అందించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు మాట్లాడుతూ బెంజ్ సర్కిల్ నగరానికి ప్రధాన కూడలి కాగా, దాదాపు 68 ఏళ్లుగా ప్రతిష్టాత్మక ప్రాంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. 2014-19 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషితో డబుల్ ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగిందని, దాని వల్ల కొంతమేర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమైనప్పటికీ రోజు రోజుకు పెరుగుతున్న రద్దీ దృష్ట్యా మరిన్ని చర్యలు అవసరమని వివరించారు.

ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కనకదుర్గమ్మ ఆలయం సమీపం నుంచి బెంజ్ సర్కిల్ వరకు, అలాగే బెంజ్ సర్కిల్ నుంచి పెనమలూరు, గోశాల వైపు వెళ్లేలా కొత్త ఫ్లైఓవర్ ప్రతిపాదనను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదన పంపించండి, శాంక్షన్ చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అధికారిక ఆమోదం వచ్చిన తర్వాత పూర్తి వివరాలు ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్, జ్యోతి కన్వెన్షన్ ప్రాంతంలో అధిక రద్దీ ఏర్పడుతున్న నేపథ్యంలో ఫ్లై ఓవర్ కింద ప్రత్యేక సర్వీస్ రోడ్లు, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు పై ఎంపీ కేశినేని శివనాథ్ నేషనల్ హైవే పీడీ, మున్సిపల్ కార్పొరేషన్ సీఈ, ఎంపీ, స్థానిక కార్పొరేటర్ క్రాంతి శ్రీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాంధీ సమక్షంలో సమగ్ర చర్చలు జరిపినట్లు తెలిపారు. చంద్రమౌళి నగర్, బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు అటు నుంచి ఇటు వెళ్లేందుకు అనేక మార్గాలపై సూచనలు చేసినట్లు చెప్పారు. ట్రాఫిక్ పోలీస్ అధికారులను కూడా కలుపుకొని సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాంధీ, కార్పొరేటర్లు చెన్నుపాటి క్రాంతి శ్రీ, ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయి బాబు, టిడిపి నాయకులు నాగమోతు రాజా, కె.వి.రమేష్, వై.వి.ఈశ్వరరావు, కె.వి.రామారావు, చెన్నుపాటి వజీరు, సత్యనారాయణ, చిలకలపూడి లక్ష్మణరావు, రమణ, లక్ష్మణ్ స్వామి,శరత్, చలపతిరావు, సూరపనేని సురేష్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాపీఏబీఆర్ అనుసంధానానికి సీఎం గ్రీన్ సిగ్నల్

- రాప్తాడు,ధర్మవరం 50 చెరువులకు త్వరలో నీరు.
- అసెంబ్లీలో అంశం ప్రస్తావించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణ నిధుల విడుదలకు ఆదేశాలు.
- నీటిపారుదల మంత్రి రామానాయుడు సమక్షంలో కీలక నిర్ణయం.
- పరిటాల శ్రీరామ్ చొరవతో ముందుకు హంద్రీనీవాపీఏబీఆర్ లింక్ ప్రాజెక్ట్.
- దశాబ్దాల రైతుల కల సాకారం దిశగా కీలక అడుగు.
- హార్టికల్చర్ అభివృద్ధికి నీటి వనరుల బలోపేతం.
- అనంతపురం జిల్లాలో సాగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లక్ష్యం.
- రైతుల హర్షం సీఎం, మంత్రి, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు.



**ధర్మవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** రాప్తాడు,ధర్మవరం నియోజకవర్గాల్లో 50 చెరువులకు నీరు అందించే దిశగా చర్యలు

రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక నిర్ణయం తీసుకోబడింది. హంద్రీనీవా సుజల స్రవంతి కాలువను పీఏబీఆర్‌తో అనుసంధానం చేసి రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని 50 చెరువులను నీటితో నింపాలని అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీసుకెళ్లారు. టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు స్థానిక గాంధీ నగర్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ చింతలపల్లి మహేష్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 198687 ప్రాంతంలో అనంతపురం జిల్లాలో తాగు, సాగునీటి అవసరాల కోసం పీఏబీఆర్ కుడి కాలువ నిర్మాణం ప్రారంభించబడిందని తెలిపారు. అయితే కాలువ పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడంతో చెరువులకు సమగ్రంగా నీరు అందించలేకపోయామని పేర్కొన్నారు. 1994 లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నారా చంద్రబాబు నాయుడు అసంపూర్తిగా ఉన్న పీఏబీఆర్ కుడి కాలువ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినప్పటికీ, చెరువులకు పూర్తి స్థాయిలో నీరు అందని పరిస్థితి నెలకొన్నదన్నారు. పీఏబీఆర్‌లో 10 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ కేవలం 34 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచడం, అలాగే అనంతపురం పట్టణానికి తాగునీటి సరఫరా కోసం నీరు మళ్లించడం వల్ల మండలాల చెరువులకు కనీసం 30 శాతం నీరు కూడా అందలేదని వివరించారు. ఈ కారణంగా కాలువ గట్ల పై రైతుల మధ్య అనేకసార్లు ఘర్షణలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో హార్టికల్చర్ అభివృద్ధి చెందు తోందని, రైతులు ఉద్యానవన పంటల వైపు మళ్లుతున్నారని, ఈ నేపథ్యంలో నీటి వినియోగం అత్యంత అవసరమని అన్నారు. చెరువులకు పూర్తి స్థాయిలో నీరు అందించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతిపీఏబీఆర్ అనుసంధానం పై సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించాలని పరిటాల శ్రీరామ్ సూచించినట్లు తెలిపారు. దీని పై నీటిపారుదల శాఖ అధికారులు, టిడిపి నాయకులు ఆత్మకూరు మండలంలో ప్రవహిస్తున్న హంద్రీనీవా కాలువను పరిశీలించి ప్రణాళిక రూపొందించారు. ఆ ప్రణాళికను పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా, ఆమె స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించడంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పీఏబీఆర్‌హంద్రీనీవా అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ రావడంతో ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే పరిటాల సునీతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాళ్ల శ్రీనివాసులు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు కొండారెడ్డి, బత్తలపల్లి అధ్యక్షుడు నారాయణరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు రెనాటి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు సాకే మద్దిలేటి, విజయ్ చౌదరి, అమర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ విసి ప్రసాద్ రెడ్డి పై కఠిన మైన చర్యలు తీసుకోవాలి వంశీకృష్ణ

- ప్రసాద్ రెడ్డి పై చర్యలు మున్ముందు వీసీలు తప్పు చేయకుండా హెచ్చరికగా ఉండాలి.
- వైసీపీ ప్రభుత్వంలో వీసీ ప్రసాద్ రెడ్డి ఏయూ వేదికగా ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారు.
- ఉద్యోగస్తుల పై కక్ష పూర్తి చర్యలు పాల్పడి ఇబ్బందులు గురి చేశారు.
- ప్రసాద్ రెడ్డి పరిపాలన కాలంలో జరిగిన అన్యాయాల పై విచారణ చేయాలి.
- అసెంబ్లీలో ఏయూ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** అసెంబ్లీ సమావేశాల్లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఏయూ సమస్యల పై తన గళం వినిపించారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఒక వైసిపి కార్యాలయం గా తయారు చేసుకుని బీసీ ప్రసాద్ రెడ్డి అనేది వ్యక్తి చాలా దారుణంగా పరిపాలించడం జరిగిందని అసెంబ్లీ దృష్టికి తీసుకుని వెళ్లారు. విసి నిర్ణయాలతో నష్టపోయిన ఉద్యోగులు చాలామంది ఉన్నారు. ప్రసాద్ రెడ్డి కక్ష సాధింపులుగా ఉద్యోగస్తులకు చాలా ఇబ్బందులు గురి చేశారు, ఇదే విషయాన్ని గతంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్ళామని వివరించారు. ప్రసాద్ రెడ్డి ఆగడాల పై కఠినంగా చర్యలు తీసుకొని మళ్లీ ఎవరు అలా చేయకూడదని లోకేష్ ని కోరడం జరిగిందని తెలిపారు. ఏయూలో ప్రధానంగా ఉద్యోగస్తులు వారి సమస్య కోసం ధర్నా చేస్తుంటే గత ప్రభుత్వం వెళ్లి మరి హామీ ఇచ్చి పట్టించు కోలేదన్నారు. ఏయూలో ముఖ్యంగా డైలీ వేజ్ వర్కర్లు 28 రోజులుగా, 28 రోజుల వారిని టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, టైం స్కేల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఉన్నారు మంచి మనసుతో ఈ సమస్యను పరిష్కరిస్తే వారు జీవిత కాలం గుర్తు పెట్టుకుంటారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని నమ్మకంతో వారంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారి మేజర్ సమస్య ఇది తీరితే చాలా సంతోషంగా ఉంటుంది, గత వైసిపి ప్రభుత్వం చేయలేని పని మన ప్రభుత్వం చేసి చూపించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పీకర్ ద్వారా కోరారు.

## జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు భద్రత సుందరపు





**పోలవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తికి గుర్తింపు తో పాటు భద్రత కూడా కల్పిస్తుందని, పోలవరం జిల్లా, రంప చోడవరం మండలంలో ఆర్ పి ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ జనసేన సభ్యత్వం ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు భద్రత ఇస్తుందన్నారు. ఈ ఏడాది మరింత ఉత్సాహంగా సభ్యత్వ నమోదుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. గతి ఏడాది కంటే సభ్యత రుసుమును వంద రూపాయలు తగ్గించి 400 గా నిర్ణయించారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితు లైన ప్రజలు పెద్ద ఎత్తున జనసేన సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే జనసేన సభ్యులందరికీ భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఇన్సూరెన్స్ స్కీమ్ తో వందలాది జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ నెల 26 న ప్రారంభమయ్యే జనసేన సభ్యత్వంలో పార్టీ శ్రేణులు అందరూ ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేర్పించాలని సూచించారు. జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభ మయ్యిందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవాలని ఆమె కోరారు. సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా వివరించారు. పార్టీ సభ్యునిగా ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ కమిటీల్లో బాధ్యతలు చేపట్టాలన్నా లేదా నాయకత్వ బాధ్యతలు వహించాలన్నా సభ్యత్వం తప్పనిసరన్నారు. సభ్యత్వం ఉన్నవారికి ప్రత్యేకంగా నాయకత్వ శిక్షణ ఇచ్చి, వారు రాజకీయంగా ఎదిగేందుకు పార్టీ తోడ్పడుతుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం ద్వారా వారి కుటుంబానికి పార్టీ భరోసాగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం, మార్పు కోసం పోరాడుతున్న జనసేన పార్టీలో భాగస్వాములు కావాలన్నారు. ఉద్యమి సభ్యత్వం ద్వారా పార్టీని మరింత శక్తివంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు తదిరులు పాల్గొన్నారు.

# అర్హులకు త్వరలో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు పీలా







- కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యత.
- రీ-సర్వే అర్జీల పై,భూ సమస్యల పై రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించం.
- రైతులకు అగ్రికల్చర్ విద్యుత్ కనెక్షన్ ల విషయంలో అధికారులు జాప్యం చేస్తే సహించేదిలేదు.
- గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట.
- అనకాపల్లి పట్టణం, స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు.
- అనారోగ్యానికి గురైన టీడీపీ శ్రేణులు నుండి సీఎం సహాయ నిది దరఖాస్థులు స్వీకరణ.

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో ప్రజలు, టీడీపీ శ్రేణుల నుండి వినతులు తీసుకొని అధికారులతో మాట్లాడిన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జుల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై గ్రీవెన్స్ సెల్ ని అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కు ప్రజలు వివిధ సమస్యల పై వ్రాత పూర్వకంగా ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. అంతే కాకుండా అనకాపల్లి మండలం లోని పలు గ్రామాలలో రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరారు. కశింకోట మండలం లోని గ్రామంలో ఇళ్ల పై విద్యుత్ తీగలు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరగా ఆయన ఆర్ఈసిఎస్ అధికారులతో మాట్లాడారు. అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్య పై, వాటర్ ట్యాంక్ సమస్యల పై పరిష్కరించాలని కోరారు. అంతే కాకుండా అనకాపల్లి మండలం లోని గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పిర్యాదు చేయగా ఆయన తహశీల్ధార్ తో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలను మంజూరు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారని, ఈ సమస్యలన్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. అంతే కాకుండా ఏపీ టీడ్కో గృహాలను అర్హులైన ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామని అన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ దే అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 శాతం అమలుపారుస్తాం అని అన్నారు. అంతే కాకుండా రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సీసీ రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగ మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈవీఎం గోడౌన్ తనిఖీ
- తనిఖీల్లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు.



**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** ఈవీఎం గోడౌన్ వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్ ను తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోడౌన్ లోపల భాగంలో కూడా పర్యటించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాల పై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీ క్రమంలో లాగ్ బుక్ లో సంతకం చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాల పై నేతలతో మాట్లాడారు. భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను జిల్లా రెవెన్యూ అధికారికి ఎన్నికల విభాగం అధికారులు వివరించారు.

వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమీక్ష. నెలవారీ సమావేశాలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఉదయం డిఆర్ఓ చాంబరులో ఎన్నికల జాబితా నవీకరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగు బూత్ నకు బూత్ లెవల్ ఏజెంటును నియమించి, ఏజెంటు వివరాలను అందించాలని కోరారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు విషయంలో బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేని శుద్ధమైన ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూజా బొగ్గు లారీలను నిలుపుదల చేయాలి.



- ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి.
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్.

**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** పరవాడ మండల కేంద్ర మైన పరవాడ సినిమా హాల్ జంక్షన్లో హిందూజా బొగ్గు లారీ లను ఈ మార్గం మీదగా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీ లను ఈ మార్గం మీదగా ప్రయాణించడం వలన తీవ్రమైన బొగ్గు రోడ్ల పై పడి బొగ్గు కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్, సబ్ స్టేషన్, ఊట గడ్డ, లంకెలపాలెం గ్రామం పూర్తిగా ధూళితో మూసి వేయబడింది అన్నారు. ఈ గ్రామాల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని గనిశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీల పై ఆర్టీవో అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రోడ్లు పూర్తిగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి అన్నారు. హిందూజా కి రైల్వే ద్వారా బొగ్గు తరలించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజల్ని ఈ రకంగా కాలుష్యానికి నెట్టు వేయడం అన్యాయం అన్నారు. వెంటనే బొగ్గు దూళి లారీల పై చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. వెంటనే ఈ మార్గం నుండి బొగ్గు లారీలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హిందూజా కంపెనీకి అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రజల్ని కాలుష్యంలో హిందూజా యాజమాన్యం నెట్టివేస్తుందని ప్రభుత్వాలు కళ్ళు అప్పగించుకొని చూస్తున్నాయని గనిశెట్టి అన్నారు. ఈ మార్గంలో ద్విచక్ర వాహనదారులు ప్రయాణించడమే సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కాలంలో పెద్ద గోతిలో పడి ఒక కార్మికుడు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. రోడ్లు నాశనం అవ్వడానికి కారణం ఈ బొగ్గు లారీలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాసరావు, బి వెంకట్రావు, వెంక నాయుడు, గుర్నాథరావు, నాయుడు, సత్తిబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# "భారతదేశంలో మానసిక ఆరోగ్య చరిత్ర సంగీత పాత్ర"పై అవగాహన..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం (27 ఫిబ్రవరి 2026) విశిష్ట అతిథి ఉపన్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పుణే, మహారాష్ట్రకు చెందిన కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, మ్యూజిక్ థెరపిస్ట్ వైదేహి దలాల్ ముఖ్య అతిథిగా హాజరై "భారతదేశంలో మానసిక ఆరోగ్య చరిత్ర సంగీత పాత్ర" అనే అంశంపై ప్రసంగించారు. భారతదేశంలో ప్రాచీన కాలం నుంచే సంగీతానికి ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, భారతీయ శాస్త్రీయ సంగీతం మానసిక ఆరోగ్య సమస్యల నివారణలో ఎలా ప్రభావవంతమైన థెరపీగా ఉపయోగించబడిందో వివరించారు. వేదకాలం నుండి ఆధునిక యుగం వరకు సంగీత అధ్యయనం ఎలా అభివృద్ధి చెందిందో చారిత్రక దృష్టితో విశ్లేషించారు. కార్యక్రమం పూర్తిగా ప్రాయోగికంగా, పరస్పర చర్యలతో సాగింది. థెరప్యూటిక్ సంగీత భాగాలను వినిపిస్తూ సంగీతం మనసుపై చూపే శాంతిదాయక ప్రభావాన్ని వివరించారు. కొందరు అధ్యాపకులు స్వయంగా పాటలు ఆలపించగా, విద్యార్థులు సంగీత ప్రభావాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు. భారతదేశంలోని గొప్ప సంగీత విద్వాంసుల చారిత్రక పాత్రను కూడా ఆమె ప్రస్తావించారు.

హెరిటేజ్ గైడింగ్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం..

అదే వేదికపై చరిత్ర విభాగం ఆధ్వర్యంలో 30 రోజుల "హెరిటేజ్ గైడింగ్ సర్టిఫికేట్ కోర్సు"ను ప్రారంభించారు. హైదరాబాద్ వారసత్వ కట్టడాలు, చారిత్రక ప్రదేశాలపై సమగ్ర అవగాహనతో సందర్శకులకు వివరించే నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడం ఈ కోర్సు ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. ఇందిర, డా. గంగాధర్, డా. దుర్గాప్రసాద్, డా. అపర్ణ చతుర్వేది, డా. అనిత, డా. ఎన్. వెంకటేశ్వర్లు, సుభాషిణి మరియు బి.ఏ. చరిత్ర తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, ఉపాధి అవకాశాల దిశగా దోహదపడే కార్యక్రమాలను నిర్వహించడం చరిత్ర విభాగం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## పంచకర్ల రమేష్ బాబు కి మా ప్రత్యేక ధన్యవాదాలు.

- లంకెలపాలెం వర్తకుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తురసాల నరసింగరావుబి





**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** అధిక లోడుతో ప్రయాణం చేస్తున్న బొగ్గు, ఫ్లై యాష్ లారీల వలన లంకెలపాలెం జంక్షన్లో విపరీతమైన గోతులు పడుతున్నాయి, దీనివల్ల ప్రజలు, వర్తకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ అసెంబ్లీలో ప్రస్తావించడమే కాకుండా స్వయంగా లంకెలపాలెం జంక్షన్ కు వచ్చి పరిశీలించి ఇచ్చిన మాట ప్రకారం లంకెలపాలెం జంక్షన్ లోని రోడ్లను మరమ్మత్తులు చేయిస్తున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి లంకెలపాలెం వర్తకుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తురుసాల నరసింగరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా బొగ్గు, ఫ్లైయాష్ లారీల కాలుష్యంతో ఇక్కడి ప్రజలు పడుతున్న ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని వెంటనే పరిష్కార మార్గాన్ని చూపిన స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల వర్తకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు అన్నారు. ఏది ఏమైనా ఈ పోరాటాన్ని ఇంత ఉధృతం చేయడానికి కారణ మైన కాలుష్య పోరాట కమిటీ సభ్యులకు, సమస్యను పత్రికల్లో ప్రచురించడం ద్వారా తీవ్రతను తెలియజేసిన పత్రిక విలేకరులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ లో రజత పతకం సాధించిన కానిస్టేబుల్

కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.







**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** ఇటీవల విశాఖపట్నం లోని గురజాడ కళాక్షేత్రంలో జరిగిన 9 వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ – 2026 లో అనకాపల్లి జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు (పీసీ 1958) రజత పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ మైదానం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆయనను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 23, 2026 న జరిగిన పోటీల్లో 'మాస్టర్స్ కేటగిరీ'లో శ్రీనివాసరావు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీనివాసరావు 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్గా విధుల్లో చేరారు. ప్రస్తుతం ఆయన ఆర్మ్డ్ రిజర్వ్ కైలాసగిరి, విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తూనే, జిల్లా పోలీస్ జిమ్ ట్రైనర్గా అధికారులు, సిబ్బందికి తర్ఫీదునిస్తున్నారు. ఆయన ఇప్పటివరకు 25 సార్లు 'మిస్టర్ ఆంధ్ర'గా నిలిచారు. 2012 లో 'మిస్టర్ ఇండియా' రజత పతకం, 2013 లో 'మిస్టర్ సౌత్ ఇండియా' గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వృత్తిపర మైన బాధ్యతలు నిర్వహిస్తూనే క్రీడల పట్ల అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. రానున్న ఆల్ ఇండియా పోలీస్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ కు మరింత పకడ్బందీగా సిద్ధమై, జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీనివాస గోవిందా

- భక్త జన సంద్రమైన ఉపమాక
- దారులన్నీ ఉపమాక వైపే





**నక్కపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:**ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థాన అనుబంధ దేవాలయం ఉపమాక శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా పాల్గుణ శుద్ధ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని స్వామివారి కల్యాణోత్సవాలు జరుగుతాయి. దీనిలో భాగంగా శుక్రవారం గరుడాద్రి పర్వతంపై వేంచేసియున్న స్వామి వారి మూల విరాట్ కు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదచార్యులు తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదమంత్రాలు నడుమ అర్చకులు నిర్వహించారు. గర్భాలయంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు నగలు అలంకరించి ధ్వజస్తంభం ఎదురుగా ఉన్న కళ్యాణ మండపంలో వేంచేంపజేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. వజ్ర వైడూర్యాలు, కెంపులు, పచ్చల కిరీటం, తదితర విలువైన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సహిత అలంకార ప్రియుడై ప్రకాశిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. చూసేందుకు వేయి కనులైన చాలని శ్రీనివాసుడి దివ్య మంగళ విగ్రహాన్ని తిలకించి భక్తులు పరవశించిపోయారు. పెండ్లి కొడుకైన వెంకటేశ్వర స్వామిని, ఆయనతో పాణిగ్రహణ భాగ్యం పొందిన శ్రీదేవి భూదేవి లను భక్తులు రెప్పవాల్చకుండా వీక్షించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఉపమాక క్షేత్రం జనసంద్రమైంది. క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన లక్షల మంది భక్తులు స్వామివారి పుష్కరణి లో స్నానలాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పుష్కరిణి వద్ద జల్లు స్థానాలు ఏర్పాటు చేశారు. గరుడాద్రి పర్వతంపై ఉన్న స్వామివారి నిజరూప దర్శనానికి గోవింద నామస్మరణతో మెట్ల మార్గం ద్వారా భక్తులు తరలి వెళ్లారు. అనేకమంది భక్తులు స్వామివారి మెట్లకు పసుపు,కుంకుమలతో బొట్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కల్యాణోత్సవాల సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున తిరునాళ్లు జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ మురళి, ఎస్సై సన్ని బాబు, సహిబా అంజుమ్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలను నక్కపల్లి నూకాలమ్మ గుడి వద్ద పోలీసులు నిలుపుదల చేశారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు పలు సేవా సంస్థలు, భక్తులు మంచినీరు, మజ్జిగ ఉచితంగా పంపిణీ చేశారు. స్వామివారిని పలు రాజకీయ ప్రముఖులు, అధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సాయంత్రం స్వామివారికి ప్రత్యేక సేవలు.

కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి బాల భోగ నివేదన, రాజ భోగ నివేదన ఉపమాక మాడవీధుల్లో గ్రామ బలిహరణ నిర్వహించారు. స్వామివారి ఎదురు సన్నాహం ( కన్యాసంవాదం ) కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వర స్వామిని ఇత్తడి గరుడ వాహనం పైన, శ్రీదేవి భూదేవిలను రాజాధి రాజ వాహనం పైన వేంచేంపచేసి ఉపమాక సింహాద్రి ఆచార్యుల ఇంటి వద్ద వాహనాలను ఎదురెదురుగా ఉంచి స్వామి వారి పెళ్లి మాటలు, కట్న కానుకలు వివరాలను వివరించే కార్యక్రమం కనుల పండువగా సాగింది. ఉపమాక మాడవీధుల్లో మేళ తాళాలతో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. రథాన్ని లాగేందుకు భక్తుల పోటీపడ్డారు. రాత్రి 12:45 గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవం అట్టహాసంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదచార్యులు తెలిపారు.

## పోలియో నిర్మూలన నిధికి 1లక్ష 50 వేలు విరాళం




**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27**: రోటరీ క్లబ్ అనకాపల్లి, ఎన్టీఆర్ వైద్యలయం, మానస హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం గవరపాలెం జీవీఎంసీ చిన్న హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ చికిత్స సిపిఆర్ ఏ విధంగా చేయాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెల సేవ కార్యక్రమంలో భాగంగ గవరపాలెం జీవీఎంసీ చిన్న హై స్కూల్ శుక్రవారం సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించామని ఆయన తెలియజేశారు. ముఖ్య అతిదులు వైద్యులు డాక్టర్లు పృథ్వి, దివాకరం మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులకు తక్షణమే సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు కాపాడు కోవచ్చునని ఆయన తెలియజేశారు. సిపిఆర్ చేయడం వల్ల గుండె మళ్ల కొట్టుకొని ఊపిరితిత్తులు పనిచేసే బ్రెయిన్ కు రక్తం సరఫరా అవుతుందని తెలియజేశారు. గుండె సాధారణ స్థితికి వస్తుందని అప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు. ప్రతిరోజు వ్యయం చేయడం వల్ల శరీరంలో రక్తప్రసరణ సాఫీగా జరుగుతుందన్నారు. అలాగే మనిషి స్పృహ ఉందా లేదా ఒకసారి కొట్టి తనిఖీ చేసి ఊపిరితిత్తుల్లోనికి రెండుసార్లు గాలి ఊపిరి పేషెంట్ ముక్కుమూసి నోటితో ఊపిరిని పంపించాలన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ కు అనకాపల్లి క్లబ్ తరఫున పోలియో నిర్మూలన నిధికి 1 లక్ష 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం , హెచ్ఎం సిహెచ్ మహాలక్ష్మి , క్లబ్ సభ్యులు బుద్ధ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను నివారించాలి




- గంజాయి, డ్రగ్స్ నివారణకు అవసర మైన అన్ని చర్యలను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి.
- హత్యకు గురైన నెల్లూరు జిల్లా పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి ఐద్వా

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** చిన్న పిల్లలు, మహిళలు, అమ్మాయిల పై పెరుగుతున్న అఘాయిత్యాలకు కారణమవుతున్న మద్యం, డ్రగ్స్ ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జగదాంబ జంక్షన్ లో ఉన్న ఎన్పిఆర్ భవన్ లో ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వి.సావిత్రి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఎన్. మాధవి, వై. సత్యవతి, సహాయ కార్యదర్శి డి.కొండమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి. సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అమ్మాయిలు, మహిళల పై రోజు రోజుకు క్రూరమైన అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయనీ, మదనపల్లె జిల్లా లో ఏడు సంవత్సరాల అమ్మాయి, విశాఖపట్నంలో మూడు సంవత్సరాల అమ్మాయి పై జరిగిన సంఘటనలు దుర్మార్గానికి పరాకాష్టలు అన్నారు. ఈ నెలలో రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో 18 పైగా ఇలాంటి ఘోరాలు జరిగాయని, ప్రజల నుండి వ్యతిరేకతను కప్పిపుచ్చు కోవడానికి కొద్ది మందిని అరెస్టు చేసినంత మాత్రాన, నిందితులు చెరువులో సవాలుగా తేలినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం అన్నారు. ఈ ఘోరాలకు పాల్పడిన వారిలో అత్యధికలు గంజాయి, డ్రగ్స్ కు బానిసలని ప్రభుత్వం ప్రకటిస్తూ, మరో వైపు వాటిని అరికట్టడానికి అవసర మైన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ విద్యాలయాల పరిసరాల్లో అందుబాటులో ఉన్నట్లు అనేక సంఘటనలు రుజువు చేస్తున్నాయని, కాలేజీ, పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టకుండా ఈ ఘోరాలను హింస ప్రభుత్వాన్ని నివారించలేమని తెలిపారు. మద్యం, డ్రగ్స్ మూలంగా వేలాది కుటుంబాలలో యువత వ్యసన పరులుగా మారి, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వీటి మత్తులో విచక్షణ మరిచిపోయి అనేక నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. గంజాయి ముఠా ల చేతుల్లో బలైన నెల్లూరు జిల్లా పెంచలయ్య హంతకులను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసు అధికారుల పై జరిగిన దాడి నిందితుల మనస్తత్వాన్ని, పెరుగుతున్న హింస సంస్కృతికి దర్పణం పడుతున్నాయన్నారు. పెంచలయ్యను హత్య చేసిన నిందితులను అధికార, ప్రతిపక్ష పార్టీలు కొమ్ము కాస్తూ మరిన్ని నేరాలకు ప్రోత్సహిస్తున్నారని, ప్రభుత్వం పెంచలయ్య కుటుంబాన్ని కనీసం పరామర్శించ లేదు సరి కదా వారికి ఎటువంటి సహకారాన్ని కూడా అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి మహిళ అయినప్పటికీ మహిళల పైన జరుగుతున్న దుర్మార్గాలను ఏమాత్రం ప్రశ్నించకపోవడం, వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోకపోవడం సమంజసం కాదని అన్నారు. దీంతో పాటు ఈ మధ్యకాలంలో మహిళల సమస్యల మీద, ప్రభుత్వ విధానాల మీద మాట్లాడుతున్న మహిళల పైన సోషల్ మీడియాలో చాలా అసభ్యకరంగా ట్రోలింగ్ చేయడం పెరిగిందని, ఇటువంటి దిగజారుడు సంస్కృతిని పెంచి పోషిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాల పైన పోలీసులు, ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, సనాతన ధర్మం మహిళలను ఎంతో గౌరవిస్తుందని చెప్తున్న బిజెపి, జనసేన, టిడిపిలు అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న మహిళల పై వస్తున్న ట్రోల్స్ ను ఎందుకు పరిగణ లోకి తీసుకోవడం లేదు అని ప్రశ్నిస్తున్నాము. ఇప్పటి కయినా ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ నివారణకు అవసర మైన ప్రచారంతో పాటు, డి - అడిక్షన్ సెంటర్ లు పునరుద్ధరించాలి. వరుసగా నేరాలు పాల్పడుతున్న వారిని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి, గంజాయి అమ్మకాల కారణమవుతున్న వారు ఏ పార్టీ వారైనప్పటికీ రక్షణ చర్యలు తీసుకోవాలనీ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాలలో మద్యం, డ్రగ్స్ సమస్య పైన మహిళలను, యువకులను, మేధావులను, విద్యార్థులను కలుపుకొని విస్తృతమైన కార్యాచరణ రూపొందిస్తున్నామని, డ్రగ్స్ రహిత, మద్యం రహిత రాష్ట్రం కోసం ఉద్యమిస్తామని దీనికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# శ్రీనివాసుడి వార్షిక కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన హోంమంత్రి




- ఉత్తరాంధ్ర సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు
- అలరించిన ఆధ్యాత్మిక నృత్యాలు

**నక్కపల్లి, పెన్ సత్తా ఫిబ్రవరి 27:** మరో తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక కళ్యాణం సందర్భంగా ప్రభుత్వం తరఫున రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పట్టు వస్త్రాలు సమర్పించారు. శుక్రవారం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు మంత్రికి బహుకరించి సత్కరించారు. ఉత్తరాంధ్ర సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతి బింబించేలా కళ్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన కోలాటం, భరత నాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలురని ఆకట్టుకున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిన్నారి వెంకట సాయి గాయత్రి చేసిన కూచిపూడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ నృత్య కళాకారులను మంత్రి అభినందించి సత్కరించారు. మహిళల మధ్య కూర్చొని ప్రదర్శనలు తిలకిస్తూ, చిన్నారులతో ముచ్చటించారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ప్రత్యేకంగా తీసుకొచ్చిన లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారు మోగింది. మంత్రి అనిత ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి, భక్తులకు స్వయంగా మజ్జిగ అందజేశారు.

ఆలయం వద్ద భారీ బందోబస్తు

స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులకు ఇటువంటి అసౌకర్యం లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాస్ ఆదోనిలో ఆరుగురు సిఐలు, 20మంది ఎస్ ఐ లు సుమారు 300 మంది తో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి జరిగే రథోత్సవం, స్వామివారి కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని లక్షలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు,ఆలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ.

**జిల్లాలో 2,53,987 మందికి రూ.107.67 కోట్లు విడుదల.**

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 27:** వచ్చే నెల 1 వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయానుసారం ఈ నెల 28 వ తేదీ నే శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మార్చి నెలకు సంబంధించి జిల్లాలో మొత్తం 2,53,987 మంది లబ్ధిదారులకు రూ. 107,67,95,000 పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అనకాపల్లి జోన్ తో పాటు రెండు మున్సిపాలిటీలు, 24 గ్రామీణ మండలాల్లో శనివారం ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సాధ్యమైనంతవరకు శనివారమే 100 శాతం పంపిణీ పూర్తిచేయాలని, ఏవైనా కారణాలతో ఆ రోజున అందుకోలేని లబ్ధిదారులకు మార్చి 2 వ తేదీ సోమవారం పింఛన్ అందజేయాలని సూచించారు.



# ఇంగ్లాండ్ లాగేసింది

## కివీస్‌కు అనూహ్య ఓటమి
## సెమీస్ అవకాశాలు క్లిష్టం
## మెరిసిన జాక్స్, రెహాన్, బాంటన్




న్యూజిలాండ్‌కు నిరాశ. ఇంగ్లాండ్‌ను ఓడించి సెమీస్ చేరే అవకాశాన్ని ఆ జట్టు చేజేతులా వదులుకుంది. శుక్రవారం ఆ జట్టు 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ చేతిలో ఓడింది. మొదట న్యూజిలాండ్ 7 వికెట్లకు 159 పరుగులు చేసింది. ఫిలిప్స్ (39; 28 బంతుల్లో 4ఐ4, 1ఐ6), సీఫర్ట్ (35; 25 బంతుల్లో 3ఐ4, 2ఐ6), అలెన్ (29; 19 బంతుల్లో 3ఐ6) రాణించారు. రషీద్ (2/28), జాక్స్ (2/23), రెహాన్ అహ్మద్ (2/28) ప్రత్యర్థిని కట్టడి చేశారు. టామ్ బాంటన్ (33; 24 బంతుల్లో 3ఐ4, 1ఐ6), విల్ జాక్స్ (32 నాటౌట్; 18 బంతుల్లో 4ఐ4, 1ఐ6) మెరుపులతో ఇంగ్లాండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. రచిన్ (3/19) శ్రమ వృథా అయింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించివుంటే కివీస్ గ్రూప్‌లో అగ్రస్థానంతో ముందంజ వేసేది. కానీ ఇప్పుడు న్యూజిలాండ్ (3 పాయింట్లు, ఒక మ్యాచ్ రద్దు) సెమీస్ భవితవ్యం.. శనివారం పాకిస్థాన్, శ్రీలంక మ్యాచ్‌పై ఆధారపడివుంది.

### రషీద్ 2/28

ఆఖర్లో బాదేశారు: అసలే స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్.. ఆపై సవాల్ చేసే లక్ష్యం. ఇలాంటి స్థితిలో ఇంగ్లాండ్‌కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లోనే ఫిల్ సాల్ట్ (2) వికెట్ కోల్పోయిన ఆ జట్టు.. ఆ తర్వాత బట్లర్ (0) వికెట్‌ను చేజార్చుకుని 2 ఓవర్లకు 8/2తో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో బ్రూక్ (26).. హెన్రీ వేసిన మూడో ఓవర్లో వరుసగా 4, 6 కొట్టి స్కోరు కదిలించాడు. బెతెల్ కూడా కొన్ని షాట్లు ఆడడంతో ఇంగ్లాండ్ 6 ఓవర్లకు 47/2తో కోలుకుంది. బ్రూక్, బెతెల్ (21) స్వల్ప వ్యవధిలో ఔట్ కావడంతో ఇంగ్లాండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. అయినా బాంటన్, సామ్ కరన్ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొట్టి సాధించాల్సిన రన్‌రేట్ మరీ పెరిగిపోకుండా చూశారు. సామ్ కరన్ (24), బాంటన్ ఔట్ కావడం.. స్కోరు కదలకపోవడంతో ఇంగ్లాండ్ చివరి 3 ఓవర్లలో 43 పరుగులు చేయాల్సి వచ్చింది. ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్‌లో జాక్స్, రెహాన్ అహ్మద్ (19 నాటౌట్) రెచ్చిపోయారు. జాక్స్ సిక్స్, 2 ఫోర్లు కొట్టగా.. రెహాన్ ఓ సిక్స్ అందుకున్నాడు. ఆ ఓవర్లో 22 పరుగులు రావడంతో ఇంగ్లాండ్ రేసులోకి వచ్చేసింది. సమీకరణం (12 బంతుల్లో 21) కాస్త అందుబాటులోకి వచ్చింది. ఈ జంట అదే జోరు కొనసాగించడంతో 19వ ఓవర్లో 16 పరుగులు వచ్చాయి. హెన్రీ వేసిన ఆఖరి ఓవర్లో ఇంగ్లాండ్ 5 పరుగులు చేయాల్సి రాగా.. తొలి రెండు బంతులకు రెండే పరుగులు వచ్చాయి.. మూడో బంతి బౌండరీకి వెళ్లడంతో ఇంగ్లాండ్ విజయాన్ని అందుకుంది.

**కివీస్ కట్టడి:** అంతకుముందు న్యూజిలాండ్‌కు మెరుపు ఆరంభమే లభించింది. ఓపెనర్లు సీఫర్ట్, అలెన్ దూకుడుగా ఆడి స్కోరు పెంచారు. ఆర్చర్ వేసిన అయిదో ఓవర్లో సీఫర్ట్ రెండు ఫోర్లు, సిక్స్ బాదగా.. ఆరో ఓవర్లో అలెన్ ఓ సిక్స్ అందుకున్నాడు. పవర్ ప్లే ఆఖరికి 54/0తో న్యూజిలాండ్ మెరుగైన స్థితిలో నిలిచింది. అక్కడ నుంచి కివీస్ ఇన్నింగ్స్ కుదుపునకు గురైంది. ఏడో ఓవర్లో సీఫర్ట్‌ను ఔట్ చేయడం ద్వారా రషీద్.. ఇంగ్లాండ్‌కు బ్రేక్ ఇచ్చాడు. అలెన్ కూడా తర్వాతి ఓవర్లోనే పెవిలియన్ చేరడంతో కివీస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సీఫర్ట్-అలెన్ తొలి వికెట్‌కు 64 పరుగులు జత చేశారు. ఆ తర్వాత ఫిలిప్స్, రచిన్ (11) ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. 11 ఓవర్లకు 97/2తో కివీస్ కోలుకుంది. స్పిన్నర్లు రషీద్, రెహాన్ అహ్మద్, విల్ జాక్స్ విజృంభించడంతో న్యూజిలాండ్ మళ్లీ తడబడింది. 38 పరుగుల వ్యవధిలో 4 వికెట్లు పడిపోయాయి. రచిన్, చాప్‌మన్ (15), మిచెల్ (3)తో పాటు కుదురుకున్న ఫిలిప్స్ సైతం ఔటైపోయాడు. దీంతో కివీస్ 17.1 ఓవర్లకు 135/6తో ఇబ్బందుల్లో నిలిచింది. చివర్లో మెకాంకీ (14), శాంట్నర్ (9 నాటౌట్) పోరాడడంతో న్యూజిలాండ్ స్కోరు 150 దాటింది. 14-17 ఓవర్ల మధ్య న్యూజిలాండ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయింది.

# రింకూ తండ్రి కన్నుమూత



అలిగఢ్: భారత క్రికెటర్ రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ (60) తుదిశ్వాస విడిచారు. చాలా కాలంగా కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన శుక్రవారం తెల్లవారుజామున గ్రేటర్ నోయిడాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. "రింకూ తండ్రి గత మూడు, నాలుగు రోజులుగా కృత్రిమ శ్వాస మీద ఉన్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆయన మరణ వార్త తెలిసింది" అని రింకూ మాజీ కోచ్ మసూద్ అమిని తెలిపారు. ప్రస్తుత టీ20 ప్రపంచకప్ జట్టులో రింకూ సభ్యుడిగా ఉన్నాడు. తన తండ్రి ఆరోగ్యం విషమంగా ఉందని తెలియడంతో టోర్నీ మధ్యలోనే నోయిడాకు చేరుకున్నాడు. తండ్రిని పరామర్శించిన అనంతరం.. గురువారం జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు తిరిగి జట్టుతో చేరాడు. ఆ మ్యాచ్‌లో రింకూకు తుది జట్టులో చోటు లభించలేదు. తండ్రి మరణవార్త తెలియగానే అతడు అలిగఢ్ వెళ్లాడు. శుక్రవారం ఖాన్‌చంద్ అంత్యక్రియలు ముగిశాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలిగఢ్ జిల్లాకు చెందిన ఖాన్‌చంద్ ఒకప్పుడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్మికుడిగా పనిచేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కుమారుడి క్రికెట్ స్వప్నాన్ని ఎప్పుడూ అడ్డుకోలేదు. తన ఎదుగుదలలో తండ్రి పాత్ర ఎంతో ఉందని రింకూ పలు సందర్భాల్లో చెప్పాడు. నిరుడు జూన్‌లో సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌తో రింకూ నిశ్చితార్థం జరగ్గా.. అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఖాన్‌చంద్ ఆ వేడుకకు హాజరయ్యారు.

# డార్లింగ్‌తో బిల్లా, యోగి ఏం చేస్తున్నట్లు..?



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. ఇటీవలే రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ప్రభాస్ త్వరలో కల్కి 2, ఫౌజీ, స్పిరిట్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. మొత్తానికి ప్రభాస్ వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు బీజీ బిజీగా సినిమాలు చేస్తున్నాడు. ఇంతగా సినిమాలు చేస్తున్న ప్రభాస్ మరికొన్ని కొత్త సినిమాలకు సంబంధించిన చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రభాస్ ను సీనియర్ దర్శకులు వివి వినాయక్, మెహర్ రమేష్ లు కలవడం చర్చనీయాంశం అయ్యింది. ప్రభాస్ హీరోగా వీరిద్దరూ గతంలో సినిమాలు చేసిన విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి.

**ప్రభాస్‌తో వివి వినాయక్ యోగి సినిమా...**

యోగి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరిచినా ప్రభాస్‌కి మంచి పేరు తెచ్చి పెట్టింది. తల్లి సెంటిమెంట్‌తో సాగే ఆ సినిమా ఇప్పటికీ ప్రభాస్ ఫ్యాన్స్ కి చాలా స్పెషల్ అనడంలో సందేహం లేదు. అందుకే ప్రభాస్‌కి దర్శకుడు వినాయక్ అంటే చాలా అభిమానం. ఆ అభిమానంతోనే ఎప్పటికప్పుడు వినాయక్ ను ప్రభాస్ కలవడం, ఇద్దరూ ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. ప్రభాస్ తో యోగి సినిమా తీసిన దర్శకుడు వినాయక్ మళ్లీ ఆయనతో సినిమా చేయాలని భావించినా సాధ్యం కాలేదు. ఇద్దరి కాంబోలో మరో సినిమా కోసం చర్చలు జరిగినా కొన్ని కారణాల వల్ల అది వర్కౌట్ కాలేదు. ఇప్పుడు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ కావడంతో వినాయక్ కాంబోలో సినిమా అనేది ఉండదని, అలాంటి ఆలోచన కూడా కచ్చితంగా ఉండదని అభిమానులు, అన్ని వర్గాల వారు అంటున్నారు.

**మెహర్ రమేష్ తీసిన బిల్లా సినిమాతో ప్రభాస్...**

ఇక బిల్లా సినిమాతో ప్రభాస్ కి స్టైలిష్ మూవీని ఇచ్చిన మెహర్ రమేష్ ఇప్పుడు తీవ్రమైన ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాడు. రమేష్ కెరీర్ మొత్తంలో బిల్లా మాత్రమే బెస్ట్ మూవీ అంటూ ఆయన సన్నిహితులు కూడా అంటూ ఉంటారు. ఆయన చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌లు గా నిలిచాయి. అందుకే ఆయనతో సినిమా అంటే హీరోలు, నిర్మాతలు బాబోయ్ అంటున్నారు. దాంతో ప్రభాస్ సైతం ఆయన దర్శకత్వంలో సినిమాను చేయడం సాధ్యం కాదని చాలా మంది అంటున్నారు. బిల్లా తర్వాత వీరిద్దరి కాంబోలో ఒక సినిమా రావాల్సి ఉన్నా మిర్చి, బాహుబలి సినిమాల తర్వాత ప్రభాస్ రేంజ్ అమాంతం పెరిగింది. కనుక ఇప్పుడు ప్రభాస్ ను మెహర్ రమేష్ మ్యాచ్ చేసే విధంగా సినిమాను తీయడం సాధ్యం కాదు. అందుకే వీరిద్దరి కాంబో దాదాపు అసాధ్యం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇద్దరు దర్శకులతో ప్రభాస్...**

ఇప్పుడు ఈ ఇద్దరు దర్శకులతో ప్రభాస్ కలవడం, మెహర్ రమేష్ తీసిన సెల్ఫీ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో చర్చ మొదలైంది. మా డార్లింగ్‌తో ఈ బిల్లా డైరెక్టర్, యోగి డైరెక్టర్ ఏం చేస్తున్నారు అంటూ ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో తెగ కామెంట్స్ చేస్తున్నారు.

# సౌత్ లో నటి కెరీర్ ఊహించని విధంగా!

మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ సినీ ప్రయాణం గురించి చెప్పాల్సిన పనిలేదు. సీరియల్స్ తో మొదలైన అమ్మడి జర్నీ హీరోయిన్ గా దిగ్విజయంగా కొనసాగుతోంది. మరాఠీ నుంచి బాలీవుడ్ ని దాటుకుని టాలీవుడ్ వరకూ తిరుగులేని ప్రయాణం ఆమె సొంతం. మారాఠీలో - హలో నందన్ - , బాలీవుడ్ లో - లవ్ సోనియా - తో కెరీర్ ప్రారంభించి బాలీవుడ్ లో అనతి కాలంలో బిజీ హీరోయిన్ గా మారింది. - సూపర్ 30 - బట్లా హౌస్ ఘోస్ట్ స్టోరీస్ - లాంటి చిత్రాలు అమ్మడికి హిందీలో సరైన ఫౌండేషన్ వేయడంతో సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. టాలీవుడ్ లో - జెర్సీ- సీతారామం- లాంటి విజయాలు అమ్మడికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చాయి. ఆ చిత్రాల సక్సెస్ తోనే తాను బిజీ కాలేదు. అంతకు మించి గొప్ప పెర్ఫార్మర్ కావడంతోనే అన్నది కాదనలేని నిజం. పాత్రల విషయంలో ఎంతో సెలక్టివ్ గా ఉంటుంది. తాను ఎంపిక చేసుకునే పాత్రల్లోనే గ్లామర్ అప్పిరియన్స్ ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో మృణాల్ ఎంతో తెలివైన నిర్ణయాలతో ముందుకు సాగుతోంది. ప్రస్తుతం బాలీవుడ్..టాలీవుడ్ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుంది. పారితోషికం పరంగా భారీగానే అందుకుంటుంది. దర్శక, రచయితలు మృణాల్ ని దృష్టిలో పెట్టుకునే పాత్రలు రాస్తున్నారంటే? నటనలో తానేస్థాయికి చేరింద న్నది అంచనా వేయొచ్చు. అయితే తెలుగులో అమ్మడి జర్నీ మాత్రం ఇంత గొప్పగా సాగుతుందని తాను కూడా ఊహించలేదంది. నటిగా తన ప్రయాణమంతా హిందీ చిత్ర పరిశ్రమలో అనుకునే జర్నీ మొదలు పెట్టినట్లు తెలిపింది.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com